RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 20 ఆగస్ట్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:68

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ప్రకటించడం తెలుగు ప్రజల, ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఎన్డీఏ కూటమి ఒకవైపు..

మహాత్ముడి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పోరాడుతున్న ఇండియా కూటమి మరోవైపు

రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణం

ఆయన్ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపై ఉంది

పీవీ నర్సింహారావు తరువాత ఒక తెలుగువాడిని ఆ స్థాయిలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణం

రాజకీయాలకు అతీతంగా మనం ఏకం కావాల్సిన సందర్భం ఇది

తెలుగువాడికి దక్కిన గౌరవం ఉపరాష్ట్రపతి అభ్యర్థి ప్రకటన

ఉభయ రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నా

జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉంది

చంద్రబాబు నాయుడు, కెసీఆర్, పవన్ కళ్యాణ్, కమ్యూనిస్ట్ సోదరులు, ఉభయ రాష్ట్రాల బీజేపీ ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నా

జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఇప్పుడు ఉంది

జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాదు.. ఆయన ఇండియా కూటమి ప్రతిపాదించిన న్యాయనిపుణుడు

ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు

ఆయన ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ కమిటీ చైర్మన్

1991 లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. ఆనాడు ఎన్టీఆర్ ఆయనపై పోటీ పెట్టకుండా మద్దతు పలికారు

రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారు

ఈనాడు ఒక తెలుగువాడు ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలి

మనమంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి

## గాంధీ అసుపత్రి లో అకస్మీక పర్యటన

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా





ఈ పర్యటన లో గాంధీ అసుపత్రి లో అన్ని విభాగాలను మంత్రి పరిశీలించారు. అసుపత్రి కి వచ్చిన రోగులతో అప్యాయంగా మాట్లాడారు. అసుపత్రి లో అందిస్తున్న చికిత్స లపై రోగులను , వారి వెంట వచ్చిన సహాయకులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం, గాంధీ అసుపత్రి పనితీరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో గాంధీ అసుపత్రిలో %×ఎట, ×ఖ×% సేవల బలోపేతం పై చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసుపత్రులలో IVf, IUI సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

అలాగే, గాంధీ అసుపత్రిలో ఉన్న సిటి స్కాన్, MRI SCAN లతో పాటు ఇతర హెల్త్ ఎక్యూప్మమెంట్ ను పూర్తి స్థాయిలో వినియేగంలోకి తేవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను అదేశించారు. హెల్త్ ఎక్యూప్ మెంట్ ను పూర్తి స్థాయిలో మరమత్తులు చేసేందుకు %ూవీఖ% (ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ ) ను ఏర్పాటు చేసుకొని TGMSIDC ఇంజనీరింగ్ అదికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి అధికారులను అదేశించారు. అసుపత్రిలో శానిటేషన్ సమస్య , డ్రైనేజీ సమస్య పరిష్కరానికి STP లను ఏర్పాటు చేయాలని మంత్రి అదేశించారు.

గాంధీ అసుపత్రిలో అన్ని అపరేషన్ థియోటర్లు ఓకే చోట ఉండేలా O T complex ఎర్పాటు పై కమీటి నీ నియమించి నివేదిక ను సమర్పించాలని మంత్రి అదేశించారు.

గాంధీ అసుపత్రి కి వచ్చే పెషంట్ల సహాయకుల కోసం ప్రస్తుతం ఉన్న షెడ్డు స్థానంలో CSR నిధులతో కోత్తగా 5 అంతస్తుల భవనాన్ని నిర్మించాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రిలో వైద్య సేవల బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి అదేశించారు. వైద్య సేవల అందించటంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు.

గాంధీ అసుపత్రిలో %ఙా, ఙా%, సర్జరీలు, స్పెషాలిటీ సేవలు, సూపర్ స్పెషాలిటీ సేవలను అందించేందుకు ప్రజా వైద్యాన్ని బలోపేతం చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్



హుజుర్నగర్ నియోజకవర్గం జానపహాడ్ కార్యదర్శి పై సస్పెన్షన్ వేటు

కార్యదర్శి వెంకటయ్య పై ఎసిబి కేసు నమోదు

ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్

హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ గా స్పందించారు.

అవకతవకల విషయం వైరల్ అయిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసిబి కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏ.సి.బి అధికారులు కేసు నమోదు చేసారు.

ఒకటి రెండు రోజుల్లో వెంకటయ్య ను అరెస్ట్ చేయనున్నారు.

## ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుంది

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి










**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఆగస్టు 19 ::** ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫి పోటీలలో విజేతలకు నేడు బహుమతి , నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పంజాగుట్ట లోని ఒక ప్రయివేటు హెూటల్ లో నిర్వహించిన ఈ ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక, సి.ఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్ లు అతిధులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలమ్ చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాలాన్ని బందించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫేర్లకే ఉంటుందని, ఈ ఫాటోగ్రాఫర్లను ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫిడే అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగతు బహుమతులు, మెమెంటో ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫి అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియచేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టుకున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర వహిస్తున్నాయని, వీటిలో ఫోటో గ్రఫీ కి అంతంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా ఉంది మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్ కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫి రంగంలో నిష్ణాతులైన వారిచే ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ విజేతలను ఎంపిక చేసిందని వివిఆరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీలను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియ చేశారు. ఈ సందరబంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ పోటీలలో విజేతలకు నగదు , శాలువాతో పాటు మెమెంటో ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్ఓ మల్సూర్ లు అందచేశారు.

## హరీష్‌రావు హావభావాలకు మంత్రి పొంగులేటి క్యాప్షన్!



హైదరాబాద్ :- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఒక ఫోటో వేయి పదాలకు సమానం అన్నట్లుగా మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ హైదరాబాద్‌లో నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్‌లో ఓ ఛాయాచిత్రం ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని విపరీతంగా ఆకర్షించింది. ఆఫోటో ఎవరిదోకాదు.. ప్రతిపక్షానికి చెందిన మాజీ మంత్రి హరీష్‌రావుది కావడం గమనార్హం!

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఓ సందర్భంలో వ్యక్తం చేసిన హావభావాలను హైదరాబాద్‌కు చెందిన కె. దుర్గా నరసింహారావు అనే ఫోటోగ్రాఫర్ ఒడిసిపట్టారు. సరిగ్గా అదే సమయంలో కెమెరాను క్లిక్ మనిపించి ఫోటోను ఎగ్జిబిషన్ పోటీలకు పంపించి ప్రత్యేక కన్సోలేషన్ బహుమతి పట్టేశారు.

ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సమయంలో ఆ ఫోటో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని మరీ ఎక్కువగా ఆకర్షించింది. అందుకే ఆయన తన ప్రసంగంలో ఈ ఫోటో గురించి ప్రస్తావిస్తూ ఆ ఫోటోకు తనదైన శైలిలో క్యాప్సన్ పెట్టారు. ఇంకేముంది ..అంతా అయిపోయింది అంటూ హరీష్‌రావులో నెలకొన్న నైరాశ్యాన్ని ఈ ఫోటో ప్రపంచానికి పరిచయం చేసిందని పొంగులేటి వ్యాఖ్యానించారు. సాక్షాత్తూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి కళ్లను ఆకర్షించిన ఈ కెమెరామెన్ పనితనం చూస్తే.. ఇది కదా ఫోటో అని అనిపిస్తోంది

## తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు : మంత్రి పొన్నం ప్రభాకర్

వార్తా 2 లో

ప్రజాబలం

20 ఆగస్ట్ 2025 బుధవారం

# తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు : మంత్రి పొన్నం ప్రభాకర్






హైదరాబాద్, ఆగస్ట్ 19, 2025: హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను
తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామని
రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల గణేష్ ఉత్సవాలు 2025 ఏర్పాట్ల పై
ఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు.
సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, MLC దయానంద్, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ....
ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్న
గణేష్ ఉత్సవాలు 2025 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు.
భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.
శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు.
ఇప్పటికే రోడ్డు సేఫ్టీ కార్యక్రమం ద్వారా
నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు.
వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని చెప్పారు.
అదనపు నిధులతో దెబ్బతిన్న రోడ్లకు నార్మల్ కండిషన్ కు తెస్తున్నట్లు తెలిపారు.
ఎండోమెంట్, సాంస్కృతిక శాఖలు ఉత్సవ ప్రాధాన్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.
సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గణేష్ ఉత్సవాలలో శాఖలు తమకు ఇచ్చిన భక్తి భావంతో బాధ్యతను నిక్కచ్చిగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్.
అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు.
జీహెచ్ఎంసీది కీ రోల్:మేయర్

**మేయర్ గద్వాల విజయలక్ష్మీ మాట్లాడుతూ....**

గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్ఎంసీది అతిపెద్ద బాధ్యత అని అన్నారు. వేడుకల్లో జీహెచ్ఎంసీ చేస్తున్న ఏర్పాట్ల పై కమిషనర్ సమావేశంలో సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు.
లోటుపాట్లు సమీక్షించుకుంటూ
గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు.
క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజేస్తే ...వాటిని పరిష్కరిస్తామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున నిర్వాహకులు, ప్రజలు, యంత్రాగం అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సేఫ్ గా జరుపుకుందామని అన్నారు.

**డీజీపి డా జితేందర్ మాట్లాడుతూ...**

గణేష్ ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, సహకారంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా సిబ్బందిని డ్యూటీ కి ఉపయోగిస్తామని చెప్పారు.
అన్ని ప్రభుత్వ శాఖలు ఎలాంటి గ్యాప్ లేకుండా సమన్వయం చేసుకుంటే వేడుకలు బాగా జరుగుతాయన్నారు. వర్షం పడుతున్నందున ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపి సూచించారు.

**వాచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ...** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జీహెచ్ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు.
జీహెచ్ఎంసీ అన్ని విభాగాలు, ఇతర శాఖలతో సమన్వయంతో పౌరుల సౌకర్యం, భద్రత దృష్ట్యా నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు.
ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు , జాతీయ రహదారుల్లో గుంతలు పూడ్చడం ,రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు
శుభ్రతా చర్యలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు, కృత్రిమ పాండ్ ల నిర్మాణం వంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. నగర ప్రజలకు 2 లక్షల ఎకో ఫ్రెండ్లీ గణేష్ ల ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని %u+్రూణజూ జవీణ% ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.
"గణేష్ నిమజ్జన కార్యాచరణ" గైడ్ ను ఆవిష్కరించిన మంత్రి
గణేష్ ఉత్సవాలలో ప్రభుత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయం, సహకారం, సమాచారం పెంపొందించే ఉద్దేశ్యంతో జిహెచ్ఎంసి ప్రత్యేకంగా రూపొందించిన
గణేష్ నిమజ్జన కార్యాచరణ" గైడ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ , డీజీపీ, కమిషనర్ లు సమావేశంలో ఆవిష్కరించారు. జోన్ లు, సర్కిల్ ల వారిగా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణ, బాధ్యుల మొబైల్ నెంబర్ లు, గణేష్ యాక్షన్ టీం వివరాలు ఇందులో పొందుపరిచారు. సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చక్కగా వివరించినందుకు ఉత్సవ సమితి సభ్యులు జీహెచ్ఎంసీని. అభినందించారు.
సమావేశంలో ఎన్విరాన్ మెంట్ , అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, అదనపు డీజీపీ మహేశ్ భగవత్, అగ్నిమాపక డీజీ నాగి రెడ్డి , %ష్ట్రఎఝ% కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్,హైదరాబాద్ సిపి సి వి ఆనంద్, రాచకొండ సీపీ సుధీర్ బాబు , సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి,
హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి నారాయణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి,
ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, భాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అదనపు డైరెక్టర్ బి జగన్,
అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, సమాచార వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి , ట్రాన్స్పోర్ట్ , ఆర్టీసీ , అగ్నిమాపక, సమాచార శాఖ, రైల్వే , మెట్రో , భాషా సంస్కృతిక శాఖ,నీటి పారుదల, కాలుష్య నియంత్రణ , వైద్య ఆరోగ్య శాఖ ,ప్రోటోకాల్, ఎండోమెంట్, భాగ్యనగర్, ఖైరతాబాద్, బాలానగర్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

# స్వతంత్రశక్తిని కోల్పోతున్న ఇసి

భారత ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం (ఈసీఐ) వెన్నెముక వంటిది. ఇది స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికల నిర్వహణకు పూనుకునే ఒక స్వతంత్ర రాజ్యాంగ సంస్థగా పేరు పొందింది. అయితే గత కొన్నేండ్లుగా ఈ కీలకమైన సంస్థ విశ్వసనీయత, స్వయంప్రతిపత్తిపై తీవ్రమైన ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. ప్రతిపక్ష నాయకులు, పౌరసమాజ సంస్థలు, చివరికి న్యాయ వ్యవస్థ కూడా ఈసీఐ తీసుకుంటున్న కొన్ని విధాన నిర్ణయాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకప్పుడు టీఎన్ శేషన్ వంటి ఎన్నికల కమిషనర్ల హయాంలో ఈసీఐ నిష్పాక్షికతకు, కఠినత్వానికి మారుపేరుగా నిలిచింది. రాజకీయ పార్టీలు బూత్ క్యాప్చరింగ్‌కు భయపడి, ఈసీఐ అంటే వణికిపోయేవి. ప్రస్తుతం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. రాహుల్‌గాంధీ ఆరోపణలు కేవలం రాజకీయ ప్రకటనలు కాకుండా, కొన్ని నిర్దిష్ట ఉదాహరణలు, గణాంకాల ఆధారంగా రూపొందించబడ్డాయి. వీటిని పరిశీలించడం ద్వారా, ఈసీఐ ఇటీవలి వివాదాస్పద విధానాలను ఉదాహరణకు, సీసీటీవీ ఫుటేజీలను ధ్వంసం చేయడం, బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, వాటి చట్టపరమైన, రాజ్యాంగపరమైన చిక్కులను లోతుగా అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోనూ గత సర్కార్‌కు అనుకూలంగా రాష్ట్ర ఎన్నికల సంఘం వ్యవహరించిందని అప్పట్లో అనేక విమర్శలు వెల్లువత్తాయి. ఇవన్నీ పోల్చిచూస్తే, ఎన్నికల సంస్థల స్వతంత్రతపై అనేక ప్రశ్నలు సమాజంలో లేవనెత్తుతున్నాయి. సీఐ, అధికార పార్టీ మధ్య 'ఓటు దొంగతనం' జరిగిందని, అది ఒక 'నేరపూరితమైన కుట్ర' అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటక ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా చూపించారు. మహారాష్ట్రలో లోక్‌సభ, విధానసభ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ఓటరు జాబితాలో ఒక కోటి కొత్త ఓటర్లు చేర్చబడడంపై రాహుల్ గాంధీ సందేహాలు వ్యక్తం చేశారు. ఈ సంఖ్య గత ఐదేండ్లలో నమోదైన ఓటర్ల పెరుగుదల కంటే ఎక్కువగా ఉండడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. లోక్‌సభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి కూటమి మెజారిటీ స్థానాలు గెలుచుకుంటే, కేవలం కొన్ని నెలల తర్వాత జరిగిన విధానసభ ఎన్నికల్లో కూటమి తుడిచిపెట్టుకుపోవడం ఈ ఆరోపణలకు విశ్వసనీయతను పెంచుతుంది. కర్నాటకలో 'ఓటు దొంగతనం'పై తన వాదనను నిరూపించడానికి రాహుల్ గాంధీ కర్నాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌ను ఒక కేస్‌స్టడీగా చూపించారు. ఆరు నెలల పరిశోధన తర్వాత, ఈ నియోజకవర్గంలో 1,00,250 'నకిలీ ఓట్లు' ఉన్నాయని ఆయన గణాంకాలతో సహా నివేదించారు. ఈ ఆరోపణలు కేవలం 32,707 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి పీసీ మోహన్ లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందడమనే వాస్తవం ఈ ఆరోపణల తీవ్రతను పెంచుతుంది. ఆరోపించబడిన నకిలీ ఓట్ల సంఖ్య, గెలుపు మార్జిన్ కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉండడం ఈ ఆరోపణల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతోంది. అలాగే బీహార్‌లో దాదాపు 80 మిలియన్ల మంది ఓటర్ల పత్రాలను తిరిగి పరిశీలించేందుకు ఈసీఐ చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) ప్రక్రియపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీని ప్రధాన ఉద్దేశం అనర్హులైన ఓటర్లను, ముఖ్యంగా "విదేశీ అక్రమ వలసదారులను" తొలగించడమేనని ఈసీఐ పేర్కొంది. కానీ, వివాదాస్పదమైన నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్ సీ)ను పరోక్షంగా అమలు చేయడమేనని చాలా మంది భావిస్తున్నారు. బీహార్‌లో నిరక్షరాస్యత రేటు తక్కువగా ఉండడం (62శాతం), చాలామందికి జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల, ఈ ప్రక్రియలో పేద, అట్టడుగు వర్గాల ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉంది. రాహుల్‌గాంధీ ఆరోపణల ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవడానికి, గతంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిందని వచ్చిన ఆరోపణలను పోల్చి చూడడం ఉపయోగపడుతుంది. ఈ ఉదాహరణ ఓటరు జాబితాలో అక్రమాలు, సంస్థాగత పక్షపాతం వంటి సమస్యలు కేంద్ర ఎన్నికల సంఘానికి మాత్రమే పరిమితం కాలేదని చూపుతుంది. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, రాష్ట్ర ఓటరు జాబితా నుంచి దాదాపు 30 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని ఒక ఆర్టీఐ వెల్లడించింది. నేషనల్ ఎలక్టోరల్ రోల్ ప్యూరిఫికేషన్ అండ్ అథెంటికేషన్ ప్రోగ్రాం (ఎన్ఈఆర్ పీఏపీ) కింద ఆధార్‌ను ఓటర్ ఐడీలతో అనుసంధానించే ప్రక్రియలో భాగంగా ఈ తొలగింపులు జరిగాయి. ఈ తొలగింపులకు ముందు 'డోర్-టు-డోర్ వెరిఫికేషన్' సరిగ్గా జరగలేదని, తగిన తనిఖీ లేకుండానే తొలగింపులు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. అప్పటి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) బన్వర్ లాల్, ఈసీఐకి రాసిన లేఖలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో ఈ ప్రక్రియ సరిగ్గా జరగలేదని స్వయంగా పేర్కొన్నారు. ఈ తొలగింపులు అధికార పార్టీ బీఆర్ఎస్‌కు అనుకూలంగా జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. అప్పటి ముఖ్యమంత్రి, గేటర్ హైదరాబాద్ నుంచి పదిహేను లక్షల "బోగస్ ఓటర్లను" తొలగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సూచించారని ఆరోపణలు వచ్చాయి. ఇది అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని భావించిన ఓటర్లను తొలగించడానికి చేసిన కుట్రగా భావించారు. ఈ వివాదం ఈసీఐ ఇప్పుడు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు ఒక పూర్వ ఉదాహరణగా నిలుస్తుంది. ఈసీఐ పారదర్శకత లేకపోవడం, ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజీలను ధ్వంసం చేయడం, డిజిటల్ ఓటరు జాబితాను నిరాకరించడం వంటి చర్యలు 'ఓటు దొంగతనం' అనే ఆరోపణలను మరింత బలోపేతం చేస్తున్నాయి.

ఒకవైపు ఈసీఐ తన చర్యలను చట్టపరమైన, సాంకే తిక వాదనలతో సమర్థిస్తుంటే, మరోవైపు ఈ విధానాలు ఎన్నికల ప్రక్రియను కోర్టులో సవాలు చేయడాన్ని కష్టతరం చేస్తున్నాయి. ఈ చర్యలు కేవలం ప్రమాణాలను మార్చడమే కాకుండా, న్యాయ వ్యవస్థ పర్యవేక్షణను కూడా అడ్డుకుంటున్నాయి. దీనివల్ల ప్రజలు తమ ఎన్నికైన ప్రభు త్వాలపై, చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థపైనే నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. ఎన్నికలు అక్రమంగా జరుగుతున్నాయని ప్రజలు భావించడం మొదలుపెడితే, అది ప్రజాస్వామ్య మూలాలనే బలహీనపరుస్తుంది. ఈసీఐ వంటి సంస్థల విశ్వసనీయత కోల్పోవడం, ఎన్నికల ఫలితా లను కోర్టులో సవాలు చేయడానికి సరైన సాక్ష్యాలు లేకుండా పోవడంతో, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు సుదీర్ఘకాలం పాటు హానికరం. భారత ప్రజాస్వామ్య భవిష్యత్తును పరిరక్షించడానికి, ఈసీఐ స్వయంప్రతిపత్తిని పునరుద్ధరించడం అత్యవసరం. దీనికి కొన్ని తక్షణ సంస్కరణలు అవసరం. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో అధికార పార్టీ ప్రభావం లేకుండా చూసి, సుప్రీంకోర్టు సూచించినట్లుగా నిష్పాక్షికమైన కమిటీని ఏర్పాటు చేయాలి. ఓటరు జాబితాలను యంత్ర పఠన ఫార్మాట్‌లో ప్రతిపక్ష పార్టీలకు, పౌర సంస్థలకు అందించడంతోపాటు ఎన్నికల ఫుటేజీలను శాస్త్రీయ, సురక్షితమైన పద్ధతిలో ఎక్కువ కాలం భద్రపరచాలి. ఈసీఐ తన విధానాలపై పౌరసంస్థలు, ప్రజలు వ్యక్తం చేసే ఆందో ళనలకు కేవలం చట్టపరమైన, సాంకేతిక ప్రతిస్పందనలతో సరిపెట్టకుండా, లోతైన విచారణలు, సంప్రదింపులను చేపట్టాలి. ఈ చర్యలు మాత్రమే ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పునరుద్ధరించి, భారత ప్రజాస్వామ్య పవిత్రతను కాపాడగలవు. లేకుంటే దేశంలో ఎన్నికలు కేవలం ఒక ఉత్సవంగా మాత్రమే మిగిలిపోయి, ప్రజాస్వామ్యానికి ప్రధాన భూమికగా ఉండబోవనే భయం నిజమవుతుంది.

# స్టీల్ ప్లాంట్ ప్రవేట్ రణం

## 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన

విశాఖపట్టణం, ఆగస్టు 19, విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# దోమకాటు ప్రజారోగ్యానికి చేటు

దోమలు చాలా చిన్నవి. కీటకాల జాతికి చెందిన దోమలు 3 నుంచి 10 మిమీ వరకు పొడవు కలిగిన ఉంటాయి. చిన్నవే కదా అని చిన్న చూపు చూస్తే కాటు వేసి చేటు తెచ్చి పెడతాయి. దోమ కాటు వల్ల ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రాణాంతక వ్యాధులు కలుగుతున్నాయి. దేమలు పెరగడానికి అనువైన వాతారణం భారత్‌లో ఉండడంతో దోమ కాటు వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా, వానాకాలంలో నీరు నిలువ ఉండడం, పచ్చదనం పెరగడంతో దోమల సంఖ్య పెరగడానికి అనువైన వాతావరణం తోడవడంతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులు సోకడం జరుగుతోంది. పేదరికం, పరిసరాల అపరిశుభ్రత, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా దోమ కాటు సమస్య భారత ప్రజలకు ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్నది. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతుందనే వాస్తవాన్ని బ్రిటీష్ మెడికల్ ఆఫీసర్ డా: రొనాల్డ్ రోస్ అనే శాస్త్రవేత్త 20 ఆగష్టు 1897 రోజు ప్రపంచానికి తెలిపినందున, దాని ప్రాధాన్యానికి గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టు రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ దోమల దినం" లేదా "వరల్డ్ మస్కిటో డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా సికింద్రాబాదు రెజిమెంట్‌లో వైద్య సేవలు అందిస్తూ, రోనాల్డ రోస్ చేసిన పరిశోధనల్లో దోమల జీవిత చక్రం, దోమ కాటు సంబంధ ప్రయోగాల నిర్వహించి మలేరియా వ్యాధికి కారణం దోమ కాటు మాత్రమే అని రుజువు చేయడం, ప్రపంచానికి 20 ఆగష్టు 1897 రోజున ప్రకటించడం, 1902లో నోబెల్ బహుమతి సహితం పొందడం జరిగింది. దోమల బెడద లేకుండా చూసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రోగులకు వైద్య సేవలు విస్తరించడం, జాగ్రత్తలు సూచించడం లాంటి విషయాలను ప్రచారం చేయడానికి ప్రపంచ దోమల దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. నివాస పరిసరాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం, నిలువ ఉన్న నీటి పాత్రలపై మూతలు పట్టడం, మురికి కాలువల్లో నీటిని ప్రవహించే విధంగా జాగ్రత్త పడడం, నిలువ ఉన్న నీటిలో దోమల గుడ్లను తినగలిగే అంబూచియా లాంటి చేపలు వేయడం, దోమనాశక పెస్టిసైడ్స్ పిచికారి చేయడం, దోమలను తరమడానికి పొగ యంత్రాలను వినియోగించడం, ఇంటిలో దోమ తెరలను వాడడం, దోమలను తరిమే రిపెలెంట్స్‌ను వాడడం, శరీరాన్ని పూర్తిగా వస్త్రాలతో కప్పుకునే విధంగా బట్టలు వేసుకోవడం, రోగ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడా లాంటి ప్రచారాలను కలిగించడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. దోమ కాటు సమస్య పట్టణాలు, పల్లెల్లో సహితం కనిపిస్తున్నది. దోమలు 3,500 ఉపజాతులుగా మానవాళి ఆరోగ్యాలను హరించే ప్రయత్నాలను చేస్తున్నాయి. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రధానమైన ప్రాణాంతక వ్యాధులు పలు రకాల వ్యాధులు కలుగుతాయి. దోమ కాటు వల్ల సోకుతున్న వ్యాధుల రోగ లక్షణాలుగా తల నొప్పి, శరీర నొప్పులు, కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, చర్మ దురద, వాంతులు, తీవ్ర చలి జ్వరాలు, చెమట పట్టడం, అలసట, నీరసం, నాడీ సంబంధ లక్షణాలు కలుగుతాయి. 'మస్కిటో' అనబడే స్పానిష్ పదానికి "లిటిల్ ఫ్లై (చిన్న ఈగ)" అని అర్థం. తన ఆహారంగా మానవ రక్తాన్ని పీల్చుకునే దోమలు పలు రకాల వ్యాధులను కలిగిస్తున్నాయి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మలేరియా కేసులు 11 పేద దేశాల్లోనే కనిపిస్తున్నాయి. దోమ కాటు వల్ల మిలియన్ల ప్రజలు రోగాలతో బాధ పడడంతో పాటు అనేకులు మరణించడం కూడా గమనిస్తున్నాం. దోమలను మన దరికి రాకుండా చూసుకోవడం, వ్యక్తిగత-పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల వ్యాప్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహనను పెంచుకోవడం, ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, దోమలు పెరగకుండా నిరోధించే చర్యలు చేపట్టడంలో సఫలం అయితే దోమ కాటు వ్యాధి రహిత ప్రపంచం సుసాధ్యం అవుతుంది.

# ప్రజాజీవితంలో రేడియో పాత్ర!

రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్గెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్‌గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్‌లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది.ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్‌లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది –సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

# భావి భారత్ ఆవిష్కర్త

40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్నవయస్కులైన నేతల్లో ఒకరు. అలాగే ఆయన తాత, నెహ్రూ కుటుంబంలో... జవహర్‌లాల్ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు, ఆయన తల్లి ఇందిరా గాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత నెహ్రూ ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగానూ ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజీవ్ డెహ్రాడూన్ లోని వెల్హామ్ ప్రైమరీ స్కూల్ కు కొన్నిరోజులు వెళ్లాడు. తర్వాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్ కు మారిపోయాడు. అక్కడే ఆయన అనేకమందితో స్నేహపరిచయాలను పెంచు కున్నారు. అప్పుడే తమ్ముడు సంజయ్ గాంధీ కూడా ఆయనతో కలిశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే రాజీవ్ లండన్ లోని చాలా త్వరగా ఇంపీరియల్ కళాశాలకు మారిపోయారు. అక్కడే మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు. రాజీవ్ కు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి పట్టించుకునే వారు కాదు. సైన్సు, ఇంజినీరింగ్ కు సంబంధించిన పుస్తకాలే ఎక్కువగా చదివే వారు. ఇంగ్లండ్ నుండి ఇండియాకు తిరిగి వచ్చాక ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకుని, వెంటనే దేశీయ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. రాజీవ్ ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయం లోనే ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ లేడీ సోనియాతో ఆయనకు పరిచయమై, ప్రేమగా మారి, 1968లో అక్కడే వివాహం చేసుకున్నారు. తర్వాత ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలిసి వారు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంట్లో నివాసం ఉండేవారు.1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తన తల్లిని అనేక సవాళ్లు చుట్టుముట్టిన పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లో చేరాల్సిందిగా ఒత్తిడి బాగా పెరిగి, బలవంతంగానే ఉత్తరప్రదేశ్ లోని అమెథీ స్థానానికి పోటీ చేసి, ఉప ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఘన విజయం సాధించారు. 1984లో అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురి కావడంతో రాజీవ్ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చింది. తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్ సభ ఎన్నికలకు వెళ్ళి ఫలితాల్లో అత్యంత ఘన విజయం సాధించారు. అంతకుముందు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో కంటే రాజీవ్ హయాంలో ఎక్కువ సీట్లను సాధించారు. 508 లోక్ సభ సీట్లకు గాను 401 సీట్లు గెలుచుకున్నారు. ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం విశేషం. రాజీవ్ ప్రధానిగా భావి భారతదేశం ఎలా ఉండాలి అనే యోచించారు. వ్యక్తి తన కులం, పుట్టుక, మతం, రంగు మొదలైన వాటితో సంబంధం లేకుండా అభివృద్ధిని అనుభవించాలని ఆయన కోరుకున్నారు. యువతకు ఓటు హక్కును కల్పించడంలో, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారు. ఎన్నో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. 1984, అక్టోబరు 31 న తల్లి దారుణ హత్యకు గురైన తర్వాత ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధాన మంత్రిగా పని చేశారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ కుంభకోణం ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసింది.1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమికి దారితీసింది. 1991మేలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నెలరోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేకచోట్ల 250 సభల్లో మాట్లాడారు. ఆయన మే 20 మధ్యాహ్న సమయములో బయలుదేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నై చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలసి గ్రాండ్ వెస్టన్ ట్రంక్ రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు.కొద్దిసేపట్లోనే రాజీవ్‌గాంధీ మానవ బాంబు పేలుళ్లతో హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయురైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులైనారు.

# మధుర గాత్రానికి ప్రతిరూపం

తెలుగు సినీ సంగీతానికి ఒక నిత్య పుష్పంగా వికసించిన గాయకుడు విస్సంరాజు రామకృష్ణ దాసు, తెలుగు ప్రేక్షకులకు "వి. రామకృష్ణ"గా సుపరిచితుడు. మధురమైన స్వరానికి, సున్నితమైన భావాలకు నూరిత గాత్రానికి ఆయన మారు పేరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా శ్రోతలను తీయటి పాటలతో అలరించి, వేలాది గాన మణులను తెలుగు సంగీత ఖజానాకు అందించారు. ఆయన గాత్రం చల్లని వానలో తడిచిన తొలి చినుకుల లా ఉండేది. ప్రతి పాటా ఓ ఆత్మీయ అనుభూతి, ఒక స్వర యాత్ర. 1947 ఆగస్టు 20న విజయ నగరం జిల్లాలో జన్మించిన రామకృష్ణ చిన్నతనం నుంచే సంగీతంపై అపారమైన మక్కువను పెంచుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకొని, ఆ శిక్షణను అనుభూతిగా మార్చిన అరుదైన గాయకుల్లో ఆయన ఒకరు. సంగీతాన్ని ఆత్మగా భావించిన ఆయన, కేవలం కళా ప్రదర్శనకే కాకుండా, భావ ప్రకటనకు సాధనంగా గానం చేశారు. 1960ల చివరలో సినీ రంగ ప్రవేశం చేసి, తక్కువ కాలంలోనే తన మృదువైన గాత్రంతో సంగీత దర్శకుల మన్ననలు పొందారు. కె.వి.మహదేవన్, రాజన్ నాగేంద్ర, చక్రవర్తి, కోటి వంటి దిగ్గజాలచే అవకాశం పొందిన రామకృష్ణ, అనేక హిట్ చిత్రాల్లో పాడి తెలుగు పాటల పటాన్ని ఆహ్లాద భరితంగా మలచారు. రామకృష్ణ గానం సౌందర్యాన్ని మాత్రమే కాదు, సాహిత్యపు సారాన్ని కూడా ప్రతిబింబించేది. ఆయన పాడిన "చూపులేచి చినుకై తగిలే వేళ" అనే పాటలో ప్రేమలోని సంశయాలను, అమాయకపు ఆకర్షణను ఎంతో మృదువుగా మలిచారు. "ఓ ఊర్వశి కావ్యమూర్తి" అనే పాటలో శృంగార రసానికి కవిత్వపు వర్ణనను గాత్రంలో ప్రతిబింబిస్తూ, శ్రోతలను మైమర పించారు. "కలలే పలుకుతుంటే" అనే పాటలో కలలలోనూ ఊహలలోనూ మాట్లాడే అనురాగాన్ని ఆయన గొంతు స్పష్టంగా పలికించింది. "ఈ కాలమే ఈ పాత నవల" పాటలో కాలప్రవాహాన్ని, భావ వికాసాన్ని, జీవిత పరిమళాన్ని గాన రూపంలో ఆవిష్కరించారు. "నిన్ను చూసాక నాకేమైనా అయ్యింది" అనే పాటలో ప్రేమ అనేది ఎప్పుడూ ఊహలకే పరిమిత మవుతుందో అనే మనోభావాన్ని, ఎంతో అంతర్ముఖతతో వెలికి తీశారు. ఆయన ఆలపించిన పాటల్లో భావం, భాష, బంధం అన్నీ సమపాళ్లలో మిళితమై ఉండేవి. ఘంటసాల ప్రభావం ఉన్నా, ఆ ప్రభావాన్ని అధిగమించి, తనదైన గానశైలితో రామకృష్ణ వినూత్న ప్రతిభను చూపించారు. ఆయన గొంతులో ఉన్న మృదుత్వం, మధ్య శ్రుతిలోని మెలకువ, తక్కువ గమకాలతో ఎక్కువ భావాన్ని పలికించే శక్తి ఆయన గానానికి ప్రత్యేకతను కలిగించింది. "చిత్రమైన భావాలు" వంటి తక్కువగా ప్రసిద్ధి చెందిన పాటలు కూడా ఆయన గాత్రంలోని లోతును, తేజస్సును వెల్లడించాయి. భక్తి గీతాలలోనూ ఆయనకున్న పట్టు అసాధారణం. "హర హర శంకర", "శివ శివ శివ భోజనానంద" వంటి గీతాలు ఆధ్యాత్మికతను శ్రోత గుండెల్లో నాటే స్వరంగా మారాయి. రామకృష్ణ గాత్రంలో భక్తిరసం ఓ వేదగానంలా ప్రతిధ్వనించింది. గంభీరత, శాంతి, నిబద్ధతతో కూడిన స్వరం ఆలయ గర్భగుడిలో వినిపించే శాంతస్వరంలా ఉండేది. తాతామనవడు, భక్తతుకారాం, శారద, కృష్ణవేణి, అల్లూరి సీతారామరాజు, ముత్యాల ముగ్గు, అందాల రాముడు, భక్త కన్నప్ప, దాన వీర శూర కర్ణ, మహాకవి క్షేత్రయ్య, అమర దీపం, శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, శ్రీషిర్డీ సాయిబాబా మహత్యం, బలిపీఠం, గుణవంతుడు, కరుణా మయుడు లాంటి చిత్రాల్లో ఆయన పాడిన పాటలు నిత్య జ్ఞాపకాలే. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, కృష్ణ, మురళీ మోహన్ లాంటి అగ్రతారల చిత్రాల్లో ఆయన గొంతు తమ పాత్రలకు జీవం పోసింది. ముఖ్యంగా శోభన్ బాబు పాత్రల పట్ల ఆయన గానం ఎంతో అనురాగాన్ని కలిగించేది. ఆ పాత్రల్లోని భావోద్వేగాలను ఆయన స్వరం ఆకర్షణీయంగా వెలికితీసింది. "దేవుడే ఇచ్చాడు వీధి", "ఎంతటి రసికుడివో", "వసంత సమీర" వంటి పాటలు ఆ పాత్రల ఆత్మను మనకు వినిపించినట్లు అనిపిస్తాయి. అతని పాటలు మాత్రమే కాదు, జీవిత ప్రవర్తన కూడా గంభీరంగా ఉండేది. మితభాషి, వినయ వంతుడు అయిన రామకృష్ణ తన గాన సాధనను విలాసంగా కాక, భక్తిగా కొనసాగించారు. అనేక పురస్కారాలు, సన్మానాలు అందుకున్నా, ఎప్పటికీ వినమ్రంగా ఉండటం ఆయన వ్యక్తిత్వ విశేషం.2015 జూలై 16న అనారోగ్యంతో ఈ గాన మధుర స్వరం మూగ బోయింది. కానీ ఆయన ఆలపించిన పాటలు తెలుగు సంగీత చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయాయి. గళపరంగా ఆయన మన మధ్య లేకపోయినా, గాత్రంగా మాత్రం ప్రతీ మనసులో ఒక తీయని ఆలాపనగా వినిపిస్తూనే ఉంటారు. వి. రామకృష్ణ ఒక గాయకుడు మాత్రమే కాదు %-% ఒక స్వరం. ఆ స్వరం మౌనంగా పలికిన భావాలకు శబ్దం ఇచ్చింది. ఆ గాత్రం తీయని అనుభూతికి రూపం ఇచ్చింది. తెలుగు గాన పరంపరలో ఆయన స్థానం శాశ్వతం. ఆయన పాటలు పల్లకిలో కూర్చుని, భావాల పయనంలో తీసుకెళ్లే లాంటి ప్రయాణం. ఆయన్ని మరచి పోవడం సాధ్యం కాదు – ఎందుకంటే ఆయన గానం మనల్ని తడిపించిన వర్షం, మన హృదయాన్ని తాకిన తంతి.

# కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

## రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు.

ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.

మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను

గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు.

ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో,

మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో,

ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో

ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో

బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో,

ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు.

స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# దేవుడు ఆశీర్వాదం ఉంటే ఆశయ సాధన సులభం

## ఆధ్యాత్మికవేత్త ప్రేమ్ గురూజీ



**హైద్రాబాద్ ఆగస్ట్ 19.ప్రజాబలం ప్రతినిధి.** ప్రజలు ఈ యాంత్రిక జీవనంలో ఎన్నో శారీరిక మానసిక సమస్యలతోఅశాంతితో జీవిస్తున్నారని వాటికి పరిష్కారము ఉదయం లేవగానే భగవంతుని స్మరణ చేసుకుంటూ మన దైనందిన కార్యక్రమాలు చేస్తూ సాధ్యమైనంతవరకు తీరిక సమయంలో భగవాన్ నామస్మరణ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్ధం రెడ్డి శివ శంకర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ తో కలిసి అప్పిగూడలోని శ్రీ ప్రేమ్ గురూజీ ఆశ్రమానికి వెళ్లి ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రేమ్ గురూజీ మాట్లాడుతూ రాజకీయ నాయకులు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాజకీయ నాయకులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలుగుతామని తెలిపారు .

## నెల్లూరులో లేడీ నయిం...?

నెల్లూరు, ఆగస్టు 19, తెలంగాణలో అప్పట్లో నయాం సృష్టించిన రౌడీయిజం గుర్తుకుందా.. అతడు చనిపోయిన తర్వాత మీడియాలో.. అతడి గురించి కథలు కథలుగా కథనాలు ప్రసారమయ్యాయి. భువనగిరి మాత్రమే కాదు.. తెలంగాణ మొత్తం అతడు దందాలకు పాల్పడినట్టు ఆ తర్వాత మీడియాలో వార్తలు వచ్చాయి. నయాం ను అంతం చేయడానికి ఏకంగా కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయంటే.. అతడి నేర సామ్రాజ్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు నెల్లూరులో కూడా ఓ మహిళ నయాం లాగానే నేరా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుంది. ఏకంగా పోలీస్ వ్యవస్థను.. రాజకీయ వ్యవస్థను తన చేతిలో పెట్టుకొని రెచ్చిపోతున్నది.ఆదివారం సోషల్ మీడియాలో కరుడుగట్టిన నేరస్థుడితో ఆ మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత సన్నిహితంగా ఉన్న వీడియో చక్కర్లు కొట్టింది. అంతకుముందు ఏ ఎస్పీతో ఐ లవ్ యు అని ఆమె చెప్పించుకున్న ఆడియో కూడా సెన్సేషన్ క్రియేట్ చేసింది. వాస్తవానికి ఆ కరుడుగట్టిన నేరస్తుడు నెల్లూరు కేంద్ర కారాగారం నుంచి విడుదల కావడానికి ప్రధాన కారణం సదరు మహిళ అని తెలుస్తోంది. ఎక్కడో నెల్లూరు జిల్లాలో మారుమూల గ్రామంలో పేద కుటుంబంలో పుట్టిన ఆమె ఇక్కడిదాకా ఎదగడానికి అన్ని రకాల అడ్డదారులు తొక్కింది. చివరికి తన ప్రవృత్తికి.. తన అడ్డదిడ్డమైన ఎదుగుదలకు భర్త అడ్డుగా ఉన్నాడని అతడిని కూడా రోడ్డు ప్రమాదంలో చంపించేసింది. అక్కడి నుంచి మొదలైన ఆమె నేర ప్రస్థానం దినదిన ప్రవర్తమానంగా ఎదుగుతూ వస్తోంది. వేగంగా రాజకీయాలను, పోలీసులను శాసించే స్థాయికి ఆమె ఎదిగింది.ముగ్గురు ఎస్పీలు వద్దని చెప్పినప్పటికీ.. ఏకంగా ఆమె ఒక నేరస్తుడికి బెయిల్ ఇప్పించుకుంది. పోలీసులు మాత్రమే కాదు.. ఏకంగా సెక్రటేరియట్ లో పనిచేసే మంత్రులు, ఉన్నతాధికారులతో ఆమె పని చేయించుకోవడం మొదలు పెట్టింది. గతంలో ఆమె ఒక పార్టీకి అనుకూలంగా ఉండగా.. ఇప్పుడు అధికారంలో ఉన్న మరో పార్టీ నాయకులతో ఆమె అంట కాగడం సంచలనం సృష్టిస్తోంది. కేవలం దందాలు మాత్రమే కాకుండా దౌర్జన్యాలు, నేరమయ కార్యకలాపాలకు ఆమె పాల్పడుతోందని ఆరోపణ వినిపిస్తున్నాయి. జైల్లో ఉన్న వ్యక్తి పేరుతో ఆమె నేరాలు చేస్తున్నారని.. ఒక ముఠాను కూడా ఆమె నిర్వహిస్తున్నారని సమాచారం. మాదకద్రవ్యాల వ్యాపారం లోకి కూడా ఆమె అడుగు పెట్టారని.. అడ్డగోలుగా సంపాదిస్తూ సమాంతర వ్యవస్థను నడిపిస్తున్నారని సమాచారం. అయితే ఇంత జరిగిన తర్వాత.. మీడియా ద్వారా ఇంత వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఆమెపై కూటమి ప్రభుత్వ పెద్దలు ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

## నీళ్లు – కన్నీళ్లు

అదిలాబాద్, ఆగస్టు 19, భారీ వర్షాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అతలాకుతలం చేస్తున్నాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో వాగు ఉప్పొంగడంతో రాకపోకలు కూడా సాధ్యం కావడం లేదు. వాంకిడి మండల కేంద్రంలో భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లుతున్నాయి. సోమవారం పిప్పర్ గొంది వాగు ఉధృతంగా ప్రవహించడంతో, విద్యార్థులు, గ్రామస్థులు తాడు సహాయంతో వాగును దాటారు. ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ, తమ అవసరాల నిమిత్తం ఈ సాహసం చేయాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. హుడికిలి వంతెనపైకి వరద నీరు రావడంతో తెలంగాణ – మహారాష్ట్ర మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ల్లా సిర్పూర్ మండలంలోని హుడికిలి గ్రామ సమీపంలో పెన్ గంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు వంతెనపైకి చేరడంతో, సోమవారం సిర్పూర్ తహశీల్దార్ రహీముద్దీన్ అన్ని రకాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని తెలిపారు. ప్రజలు ప్రయాణం చేయకుండా దారిలో కంచెలు వేసి సిబ్బందిని నియమించారు. నీటిలో మునిగిన వంతెనలను ఎవరూ దాటరాదని, ప్రమాదకర ప్రయత్నాలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దులోని సిర్పూర్ టి మండలంలో హుడికిలి, వెంకట్రావుపేట పొడ్స బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరిగింది. భారీ వర్షాల కారణంగా నది ఉప్పొంగి బ్రిడ్జిని తాకుతూ ప్రవహిస్తోంది. దీంతో స్థానిక తహసీల్దార్, ఆఒఖూ, ఎంపీడీఓలు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రవాణాకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పర్యవేక్షణను అధికారులు కొనసాగిస్తున్నారు.

# రామంతపూర్ ఘటన మృతుల కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలి

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్



హైదరాబాద్ ఆగస్టు 19 రామంతపూర్ ఘటనపై ప్రభుత్వం దిగి రావాలి మృతుల కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేసారు.విద్యుత్ శాఖా నిర్లక్షం వాళ్ళ ఐదుగురు వ్యక్తులు మరనిచాదాన్ని నిరసిస్తూ రామంతపూర్ ప్రజలు మంగళవారం స్వచ్ఛందంగా బందు పాటిన్చారు. వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి, పాఠశాలలు, కళాశాలలు కూడా బంద్ అయినాయి సబ్ రిజిస్టర్ ఆఫీస్ కూడా బంద్ చేశారు, కేవలం అత్యవసర సర్వీసులను మాత్రమే బంధు నుంచి మినాయింపు ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం దిగి రావాలి మృతుల కుటుంబాలకు 50 లక్షలు నష్టపరిహారం ప్రకటించడంతోపాటు ఆ కుటుంబంలో ఒకరికి విద్యుత్ శాఖలో ఉద్యోగం కల్పించాలి ఆసుపత్రిలో ఉన్నటువంటి ఇతరులకు మెరుగైన ఉచిత వైద్య చికిత్స అందించాలని ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేసారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి.

## తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి ఆదేశాలు.



**ఆగస్టు 19, 2025- నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి** జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంచేశారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో (బుధవారం) విద్యాసంస్థలకు సెలవు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**ఆగస్టు 19, 2025 నిర్మల్ .ప్రజాబలం ప్రతినిధి.** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రేపు (బుధవారం) నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు.

రేపు (ఆగస్టు 20) జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

# తాడిపత్రిలో టెన్షన్...

అనంతపురం, ఆగస్టు 19, తాడిపత్రి నియోజకవర్గం ఎప్పుడూ వార్తల్లోనే ఉంటుంది. అక్కడ ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ నిత్యం రగులుతూనే ఉంటుంది. మాజీ ఎమ్మెల్యేలు పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిల మధ్య సవాళ్ల పర్వం నిత్యం నడుస్తూనే ఉంటుంది. ఈరోజుతో మొదలయిన యుద్ధం కాదిది. కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్న వార్ కావడంతో దీనికి తెరపడే అవకాశం లేదన్నది వాస్తవం. అధికారంలో ఉన్నవాళ్లు రెచ్చిపోవడం, ప్రతిపక్షంలో ఉన్నవాళ్ల కొంత తగ్గుతుండటం ఇక్కడ మామూలుగానే కనపడుతుంది. 2019 ఎన్నికల వరకూ జేసీ కుటుంబానిదే తాడిపత్రిలో ఆధిపత్యం నడిచేది. అయితే ఆ ఎన్నికల్లో తొలిసారి అక్కడ వైసీపీ జెండా ఎగిరింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయం సాధించడంతో మొదలయిన యుద్ధం నేటికీ ముగియలేదు. మొన్నటి ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యేగా తాడిపత్రిలో విజయం సాధించారు. ఇక అప్పటి నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి హవా మొదలయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై తన అనుచరులతో కలిసి దాడి చేయడమే కాకుండా ఫర్నీచర్ ను కూడా ధ్వంసం చేశారు. వాహనాలతో పాటు ఫర్నీచర్ ను కూడా తగులపెట్టారు. ఆ సమయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో లేరు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎక్కువ సమయం జేసీ ప్రభాకర్ రెడ్డి కుటుంబం హైదరాబాద్ లోనే ఉండేది.

# ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే

## సేవతో తృప్తి... సాయంతో సంతృప్తి

**సాయంతో పాటు...భరోసానూ ఇచ్చేలా మార్గదర్శులు బాధ్యత తీసుకోవాలి**

**మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలి**

**టీడీపీతోనే ఆడబిడ్డలకు అందలం**

**ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరుతో పథకం తెస్తాం**

**నేనూ మార్గదర్శినే...250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా**

**పీ4 అమలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అడాప్ట్ ట్రీని కుప్పంలోని బంగారు కుటుంబానికి అందించిన సీఎం**

**సాయంచేసి జీవితాలు బాగు చేస్తున్నారంటూ బంగారు కుటుంబాల భావోద్వేగం**



అమరావతి, ఆగస్టు 19: కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయమూ పేదలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్దాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళు _ అని భావించే సిద్దాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం. అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు. ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృప్తి, సంతృప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది.

చెప్పడమే కాదు... చేసి చూపిస్తున్నాను...

“నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఆదాయం ఉండాలి... పేదలకు సేవ చేయాలనే తపన ఉండాలి

“పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృష్టించాలి. ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తన సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృష్టికి కృషి చేస్తున్నాం. సంపద సృష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృష్టి కావాలి. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటి ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే...మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అందుకే అభివృద్ధి వైకుంతపాళి కాకూడదు.” అని చంద్రబాబు చెప్పారు.

ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని

“ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం. పేద ప్రజల కోసం.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చాయి. వారితో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన ప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృష్ణా జిల్లావాసి పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అలాగే కుప్పంలో తాను దత్తత తీసుకున్నదానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి కుమార్, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర ప్రభావిత ప్రాంతాల క్షేత్రపర్యటన

సమీక్ష కార్యక్రమానికి విచ్చేసినజూపల్లి కృష్ణారావు మంగళవారం పెన్ గంగ గెస్ట్ హౌస్ కు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా పూల మొక్క అందించి స్వాగతం పలికిన అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి వరద నష్టం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.



**అదిలాబాద్ జిల్లా మంగళవారం .ప్రజాబలం ప్రతినిధి.** ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన శ్రీ లాండే దత్తు, స/%శీ% లక్ష్మణ్ గారు, 27.05.2025న భోరాజ్ మండలంలోని తరోడా వంతెనను దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుండా వచ్చిన తీవ్రమైన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి దుర్మరణం చెందారు., రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) నుండి బాధితుడి భార్య శ్రీమతి ఎల్. జ్యోతి గారికి రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయంగా మంజూరు

చేసిన చెక్కును ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం అందజేశారు .



భారీ వర్షాలు- వరదలు- నష్టం- సహాయక చర్యలపై మంత్రి జూపల్లి సమీక్షలి

భారీ వర్షాలు, వరదల కారణంగా వాటిల్లిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

ప్రస్తుత వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, సహాయక చర్యలపై పెన్ గంగా గెస్ట్ హౌజ్ లో మంత్రి జూపల్లి జిల్లా స్థాయి సమీక్షించారు. చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ, వరద నష్టంపై శాఖల వారీగా సమగ్రమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆ నివేదికను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆ మేరకు నిధులు కేటాయించాలని కోరతానని తెలిపారు.



ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. చెరువులు, కుంటలు, కాల్వలకు గండ్లు పడ్డ చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని, విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ రాజర్షిషా ఎస్పీ అఖిల్ మహాజన్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, , ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం అంకోలి లో పర్యటించి తంతోలి వాగును, వర్షానికి దెబ్బతిన్న పత్తి పంట ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



**అదిలాబాద్ జిల్లా మంగళవారం .ప్రజాబలం ప్రతినిధి.** ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామం త్రివేణి చెరువు భారీ వర్షాలకు దెబ్బతిన్న సందర్భంగా మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు పరిశీలించారు.

# అవినాష్ స్థానంలో సతీష్...

కడప, ఆగస్టు 19, సొంత నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డికి గట్టి షాక్ తగిలింది. పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థి ఘోరంగా ఓడిపోయారు. కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. టిడిపి అభ్యర్థికి ఆరువేలకు పైగా ఓట్లు వస్తే.. వైసీపీ అభ్యర్థికి 600 ఓట్లు మాత్రమే వచ్చాయి. పూర్తిగా అధికార దుర్వినియోగంతో టిడిపి గెలిచిందని వైసీపీ చెబుతోంది. అయితే పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడంతోనే తమకు సంపూర్ణ విజయం తగ్గిందని టిడిపి చెబుతోంది. అయితే వైసిపి ఆరోపిస్తున్నట్టు అధికార దుర్వినియోగం జరిగినా.. ప్రజలు ఈ స్థాయిలో తిరస్కరించడం మాత్రం వైసీపీకి మింగుడు పడడం లేదు. మరోవైపు భవిష్యత్తుపై ఆ పార్టీకి బెంగ కనిపిస్తోంది. స్వయంగా పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గంలోనే ఓటమి ఎదురైందంటే.. మిగతా చోట్ల ఎలా ఉంటుందోనన్న చర్చ నడుస్తోంది. ఈ తరుణంలో సొంత జిల్లాలోని మార్పులకు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.మొన్నటి సాధారణ ఎన్నికల్లో కడప జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం ఎదురయింది. పది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడింట కూటమి విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. రాజశేఖర్ రెడ్డి హవా ప్రారంభం అయిన తర్వాత కడప జిల్లా పై పూర్తి పట్టు కొనసాగుతూ వచ్చింది. అటువంటిది తొలిసారి భారీ ఓటమి ఎదురు కావడం ఆ పార్టీని ఆందోళనలో నెట్టింది. ముఖ్యంగా పులివెందులలో ఏకపక్షంగా గెలుపొందుతూ వస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎప్పుడూ రికార్డ్ స్థాయి మెజారిటీ సాధిస్తూ వచ్చింది. అటువంటిది ఓట్ల విషయంలో ఘోరంగా వైఫల్యం చెందడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. 2029లో ఇదే తరహా ప్రభావం ఉంటే మాత్రం ప్రమాదం తప్పదని అంచనా వేస్తోంది.మరోవైపు వివేకానంద రెడ్డి హత్య అంశం పులివెందులలో కచ్చితంగా పనిచేస్తుంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల కంటే.. జడ్పిటిసి ఉప ఎన్నికల్లోనే ఇది స్పష్టంగా కనిపించింది. అందుకే జగన్మోహన్ రెడ్డి జాగ్రత్త పడాల్సి వచ్చింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయనే పులివెందుల నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న ఐదేళ్లు ఇన్చార్జిగా ఆయనే కొనసాగారు. ఇప్పుడు కూడా ఆయనే కొనసాగుతున్నారు. అయితే పులివెందుల నియోజకవర్గంలో వివేకానంద రెడ్డి హత్య అంశం బాగా ప్రజల్లో ఉంది. అందుకే అవినాష్ రెడ్డి ఉంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని జగన్ భావిస్తున్నారు. అందుకే ఆ నియోజకవర్గ బాధ్యతల నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తున్నట్లు తెలుస్తోంది.పులివెందులలో అవినాష్ రెడ్డి స్థానంలో సతీష్ రెడ్డిని జగన్ తెస్తారని తెగ ప్రచారం జరుగుతోంది. గతంలో చాలాసార్లు పులివెందుల నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు సతీష్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డికి పూర్తి విధేయుడుగా ఉంటున్నారు. ఆపై నియోజకవర్గంపై పట్టు ఉంది. అందుకే ఆయనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. అదే సమయంలో అవినాష్ రెడ్డికి జమ్మలమడుగు కానీ.. మైదుకూరు కానీ బాధ్యతలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# పడకేసిన అభివృద్ధే మైనస్

రాజమండ్రి, ఆగస్టు 19, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై పడిన ముద్రను చెరిపేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో నెంబర్ వన్ గా నిలిచిన జగన్ డెవలెప్ మెంట్ విషయంలో మాత్రం వెనకపడ్డారనే చెప్పాలి. పోర్టులు, మెడికల్ కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసినప్పటికీ ఆయనకు అభివృద్ధికి సంబంధించి మాత్రం బ్యాక్ బెంచ్ కే పరిమితమయ్యారు. ఆ ముద్రను మాత్రం చెరపేసుకోవాలని వైసీపీ కార్యకర్తలే కోరుతున్నారు. ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పెట్టడంలో ముందుండేలా ఎన్నికల హామీలను అమలు చేయాలని కూడా కార్యకర్తలు కోరుకుంటున్నారు.. తన ఆలోచనలు ఎలా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను కూడా అనుసరిస్తానని చెప్పగలగాలి. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. అదే పంథాను జగన్ కూడా వచ్చే ఎన్నికల్లో అనుసరించి, ప్రజలకు వివరించగలిగితేనే ప్రజలు కూడా విశ్వసించే అవకాశముందని కార్యకర్తలు గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో హామీల విషయంలో ఎంత నిక్కచ్చిగా ఉంటారో అలాగే అభివృద్ధికి సంబంధించిన హామీలను కూడా జనం ముందుంచడంలో జగన్ ముందుండాలని క్యాడర్ కోరుకుంటుంది.ఒకరకంగా చెప్పాలంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్ మనసులో మరో అభిప్రాయానికి తావులేదు. అదే సమయంలో రాజధాని అమరావతి విషయంలోనూ అదే స్టాండ్ ను బయటపెట్టగలగాలి. తాను అధికారంలోకి వచ్చినా అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగుతుందని చెప్పాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు. గతంలో మూడు రాజధానులంటూ చేసిన ప్రతిపాదనను మూడు ప్రాంతాల వారు విశ్వసించలేదనడానికి గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. వచ్చే ఎన్నికల్లోనూ దానిపై ఏమీ మాట్లాడకోకుండా తప్పించుకోవాలని చూస్తే ముఖ్యంగా మధ్య, ఎగువ మధ్య తరగతి, కోస్తాంధ్ర ప్రజల నుంచి జగన్ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్న హెచ్చరికలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి జగన్ తన వాదనకే కట్టుబడి ఉంటారా? లేదా? అన్నది ఆయనకే వదిలేయాల్సి ఉంది

# చించినాడ బ్రిడ్జిపై ఆంక్షలు

రాజమండ్రి, ఆగస్టు 19, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే వశిష్ట నదీపాయపై నిర్మించిన దిండి - చించినాడ బ్రిడ్జిపై ఈనెల 21 తేదీల్లో మొత్తానికి రాకపోకలు నిలిపివేస్తున్నట్లు అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు బైక్‌లు, కార్లు వెళ్లేందుకు అవకాశం ఇచ్చిన అధికారులు బ్రిడ్జీ బేరింగ్‌లు రీప్లేస్‌మెంట్ చేస్తున్న క్రమంలో ఆ రెండు రోజులు ఏ వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో ఈ బ్రిడ్జిపై రెండు రోజుల పాటు మొత్తానికి రాకపోకలు బంద్ చేయనున్నారు..

వశిష్ట నదీపాయపై దిండి - చించినాడ ప్రాంతాలను కలుపుతూ 216 జాతీయ రహదారికి అనుసంధానించేలా అప్పటి దివంగత లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి చొరవతో నిధులు సమకూరి 1995 లో నిర్మాణం మొదలు పెట్టిన ఈవంతెన నిర్మాణం పూర్తిచేసి 2001లో ప్రారంభించారు. దాదాపు 25 ఏళ్ల కాలం పూర్తయిన ఈ వంతెనకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టాల్సిన పరిస్థతుల నేపథ్యంలో మరమ్మత్తుల నిమిత్తం ఈ వంతెనపై రాకపోకలు పూర్తిగా తాత్కాలికంగా నిలుపుదల చేశారు. 216 జాతీయ రహదారిలో కీలక బ్రిడ్జిగా ఉన్న ఈ వంతెన పై వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేదించిన క్రమంలో అంబేడ్కర్ కోనసీమ నుంచి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, భీమవరం ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోనుండగా వంతెన మరమ్మత్తులు పూర్తయ్యే దాకా ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనాలు అన్నీ రావులపాలెం మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే వంతెన మరమ్మత్తులు జరుగుతున్నా కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలకు ఇలా లైట్ మోటారు వెహకల్స్‌కు రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పించిన నేపథ్యంలో కాస్త ఉపశమనం కలిగినట్లయ్యింది.. అయితే రెండు రోజులుపాటు మొత్తానికి ఏ వాహనాలకు పర్మిషన్ ఇవ్వకపోవడంతో హెవీ వెహికల్స్‌తోపాటు లైట్ మోటారు వెహికల్స్‌లో ఇటువైపుగా ప్రయాణాలు చేసేవారు కాస్త ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి తలెత్తనుంది..దిండి- చించినాడ వంతెన సుధీర్ఘకాలంగా సేవలందిస్తోండగా ఈ వంతెనకు అత్యవసర మరమ్మత్తులు నిర్వర్తించాలని ఇటీవలే తనఖిలు చేసిన నిపుణుల బృందం హెచ్చరించింది.. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం వెంటనే మరమ్మత్తులకు ఆదేశించింది.. దీంతో ఈ వంతెన మరమ్మత్తు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.. ఇప్పటికే మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న సాంకేతిక సిబ్బంది వంతెన బేరింగ్ రీప్లేస్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపింది.. దీనికోసం రెండు రోజుల పాటు వంతెనపై పూర్తిగా వాహనాల రాకపోకలు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను మరమ్మత్తు నిర్వహణ సంస్థ కోరింది.. దీంతో బేరింగ్ రీప్లేస్‌మెంట్ మరమ్మత్తు పనుల నిమిత్తం పనుల చించినాడ వంతెన వద్ద ట్రాఫిక్ ఈనెల 21 తేదీ లలో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పూర్తిగా ట్రాఫిక్కు ను నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ రహదారి ఆధారిటీ అధి కారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్ బేరింగ్‌ల కొలతలు మరియు స్లీవ్ స్థానాల ధృవీకరణ కోసం స్పాన్‌లను ఎత్తివేయాలని ప్రతిపాదించారని ఆ దిశగా21 తేదీన రెండు రోజుల పాటు పూర్తి ట్రాఫిక్ నిలు పుదల కోసం అభ్యర్థించారన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిలు పుదల సమయంలో వాహనాల రాకపోకలను సజావుగా మళ్లించడం మరియు నిర్వహించడం కోసం సంబంధిత విభాగాలు, వాహన దారులకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ యొక్క ట్రాఫిక్కు పూర్తి స్థాయి నిలుపుదల కొరకు సంబంధిత విభాగాలు పూర్తి సమన్వయం వహిం చాలని వాహనదారులు కూడా అధికారులకు పూర్తి గా సహకరించాలని ఈ ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

వాహనాల దారి మళ్లింపు ఇలా..

హెవీ మోటార్ వెహికల్స్ కోసం కత్తిపూడి నుంచి నర్సాపురం/ భీమవరం వైపు ప్రయాణించే వారు కత్తిపూడి- జగ్గంపేట రాజమహేంద్రవరం పాలకొల్లు నర్సాపురం / భీమవరం వెళ్లాల్సి ఉంది..

కాకినాడ నుంచి నర్సాపురం/ భీమవరం వైపు వెళ్లేవారు రావు లపాలెం సిద్ధాంతం మీదుగా వెళ్లాలి..

కాకినాడ,రామచంద్రాపురం మండపేట నుండి వెళ్లేవారు రావులపాలెం సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నర్సాపురం / భీమవరం చేరుకోవాల్సి ఉంది.

అమలాపురం నుంచి నర్సాపురం / భీమవరం వైపు వెళ్లేవారు అమలా పురం - కొత్తపేట, రావుల పాలెం సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నరసాపురం భీమవరం చేరుకోవాల్సి ఉంది..

తాటిపాక/రాజోలు నుంచి నర్సాపురం/ భీమవరం వైపు వెళ్లేవారు తాటిపాక

పి.గన్నవరం ఈతకోట, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నరసాపురం భీమవరం చేరుకోవాలి.

యానాం నుండి బయ లుదేరే వారు ద్రాక్షారామ రావులపాలెం, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నరసాపురం భీమవరం చేరుకోవాలి.

నరసాపురం నుంచి రాజోలు వైపు వెళ్లేవారు భీమవరం పాలకొల్లు సిద్ధాంతం రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.నరసాపురం నుండి రాజోలు బయలుదేరే వారు దిగమర్రు పాలకొల్లు సిద్ధాంతం రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాల్సి ఉంది.

# రేజింగ్ల రజ్ కలశ యాత్రకు ఘన స్వాగతం




పెద్దపల్లి ప్రతినిధి, పట్టణంలోని కమాన్ వద్ద రేజింగ్ల రజ్ కలశ యాత్రకు అఖిల భారత యాదవ మహాసభ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కమాన్ నుండి జండా వరకు యాత్ర కొనసాగించిన అనంతరం కలశానికి వందనం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి మండలం మాజీ సైనికుడు మేకల విజయ్ కుమార్ యాత్ర విశేషాలను వివరించారు. 1962లో భారతదేశం, చైనాతో యుద్ధం చేస్తున్న సమయంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాటం చేసి సుమారు 3000 పైచిలుకు చైనా సైనికులను చంపి 114 మంది యాదవ సైనికులు వారి రక్తాన్ని చిందించి వీరమరణం పొందారని తెలిపారు. అట్టి రక్తంతో కలిసిన మట్టిని కలశంలో వేసుకొని దేశవ్యాప్తంగా పర్యటన చేస్తూ అహిర్ రెజిమెంట్ ను పునరుద్ధరణ చేయాలని గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగుతున్నదని, ఈ యాత్ర భారతదేశ దేశభక్తికి సంబంధించిన అంశం అని, యాదవుల శౌర్యానికి ఒక ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, రాజం మహంత కృష్ణ, అట్ల సాగర్ యాదవ్, మల్లెతుల నాగరాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై సీరియస్

విజయవాడ, ఆగస్టు 19, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపటి మాదిరిలా లేరు. కఠిన నిర్ణయాలను తీసుకునేందుకు వెనకాడటంలేదు. అది పార్టీ నేతలు కావచ్చు. అధికారులు కావచ్చు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా పనిని బట్టి మాత్రమే చంద్రబాబు నాయుడు వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను వేగంగా అందిపుచ్చుకుని వెళ్లడంతో పాటుగా ముందుగా వెళ్లడమే కాదు సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి వెళ్లగలిగేలా చూడగలగాలి. అలా కాకుండా నామ్ కే వాస్తే చేసిన వారిని ఎంపిక చేసి అవసరమైతే వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచడానికి కూడా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు పట్టుదలలు, పంతాలకు పోవడంతో పాటు కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడం పార్టీకి తలనొప్పిగా తయారయింది. ఎమ్మెల్యేలు కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు కూడా గౌరవం ఇవ్వకుండా సోషల్ మీడియాకు ఎక్కుతుండటంతో పార్టీ పరువు బజారున పడుతుంది. ఇటువంటి వారిని కంటిన్యూ చేస్తే అసలుకే ఎసరు వస్తుందని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే ఆయన ఇప్పుడు మౌనంగా ఉన్నప్పటికీ తలెగరేసి, కాలరెగరేసే నేతలను మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారి వల్ల పార్టీకి జరిగే ప్రయోజనం కంటే నష్టం ఎక్కువని భావించినప్పుడు అంతకు మించిన కార్యాచరణ మరొకటి ఉండదు. సీనియర్ నేతలయిన దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ ఇవ్వకపోయినా వారు పార్టీ లైన్ ను ధిక్కరించడం లేదు. అలాంటిది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ లైన్ ను ధిక్కరించడాన్ని మాత్రం చంద్రబాబు సహించలేకపోతున్నారు. మంత్రుల్లో కూడా కొందరు ఇలాగే వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికే మచ్చ తెచ్చి పెట్టేదిగా ఉంది. రాయలసీమ జిల్లాలు ఇందులో ముందున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఒకింత సీనియర్లకు గౌరవమిస్తూ, పార్టీ నేతలను కలుపుకుపోతున్నా వారు జనంలో కలవలేకపోవడం నష్టాన్ని తెచ్చిపెడుతుండటం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించి పెట్టుకుంటున్నారు. వరసగా తప్పులను లెక్క వేస్తూ అవసరమైన సమయంలో నొక్కేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి ఎమ్మెల్యేలూ ఒళ్లు దగ్గర పెట్టుకోకుంటే.. సీటు చిరిగిపోవడం ఖాయమట.

నివేదికలు

ఓ ముగ్గురు టిడిపి నేతలపై చంద్రబాబు నివేదిక కోరారా? వారిపై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారా? చర్యలకు ఉపక్రమించనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టం అవుతుంది. అటు చంద్రబాబు సైతం చాలామందిని హెచ్చరించారు. అయినా వారి పనితీరులో మార్పు రావడం లేదు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారని ప్రజల్లో ఒక సానుకూలత ఉంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై మాత్రం అందుకు పరిస్థితి విరుద్ధంగా ఉంది. ఈ తరుణంలో నిన్ననే మూడు ఘటనలు జరిగాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ మూడు వార్తలు చెవిలో పడ్డాయి. దీంతో తక్షణం నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నేతల తప్పు అని తేలితే మాత్రం చర్యలకు ఉపక్రమించే అవకాశం కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. చంద్రబాబు సైతం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ తరుణంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నసీర్( గడిచిన కొద్ది రోజులుగా వార్తల్లోకి ఎక్కారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం సాధించి.. ఆ విషయాన్ని బయట పెట్టిందని ఆగ్రహంతో చంపేస్తానంటూ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. బాధిత మహిళ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వీడియోలను సైతం ఆమె సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎమ్మెల్యే పై పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది.మరోవైపు టీడీపీ సీనియర్ నేత, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి. తన నియోజకవర్గ పరిధిలోని ఓ కేజీబీవీ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగికి ఫోన్ చేసి.. వాట్సాప్ వీడియో కాల్ చేయాలని కోరినట్లు సదరు బాధితురాలు చెబుతోంది. ఆ విషయాన్ని ఆమె ఆదివారం బయటపెట్టింది. తన మాదిరిగానే రవి చేతిలో చాలామంది మహిళలు ఇబ్బందులు పడ్డారని వాపోయింది.మరోవైపు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు ఉన్నాయి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించి ఆయన చేసిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ విషయంలో టిడిపి అగ్ర నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అనుమానాలు ఉన్నాయి. వాటిని తావిచ్చేలా ఎమ్మెల్యే ప్రసాద్ మాటలు ఉన్నాయి. అందుకే ఈ ముగ్గురు నేతల వ్యవహార శైలి పై నివేదిక కోరినట్లు సమాచారం. మరి చంద్రబాబు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తారో చూడాలి.

# తారక్ కు టీడీపీ మధ్య.. వైసీపీ...

విజయవాడ, ఆగస్టు 19, జూనియర్ ఎన్టీఆర్ వర్సెస్ కూటమి అనే పరిస్థితికి తీసుకొస్తున్నారు కొందరు నేతలు. దీనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మరింత ఆజ్యం పోస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో ఆడియో వైరల్ గా మారింది. ఇటీవల జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 చిత్రం విడుదలైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్లో జరిపిన సంభాషణ లీక్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో అనంతపురం ఉద్రిక్తంగా మారింది. జూనియర్ ఎన్టీఆర్ కు టిడిపి అగ్రనాయకత్వం పెద్దగా సహకరించడం లేదన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కామెంట్స్ రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ సినిమా విడుదల అయింది. ఆ సినిమా ప్రదర్శన విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్యే. అయితే ఆడియో లీక్ కావడంతో.. అది తన వాయిస్ కాదని.. రాజకీయ దురుద్దేశంతో ప్రత్యర్థులు చేసిన పని అంటూ ఎమ్మెల్యే ప్రసాద్ మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. అయినా సరే జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తగ్గలేదు. అనంతపురంలో ఎమ్మెల్యే ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం విశేషం.జూనియర్ ఎన్టీఆర్ విషయంలో తెలుగుదేశం పార్టీలోఒక భిన్న అభిప్రాయం ఉంది. మొన్నటి ఎన్నికల ముందు వరకు జూనియర్ ఎన్టీఆర్ పార్టీలోకి వస్తే బాగుంటుందని ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. కానీ జూనియర్ ఎన్టీఆర్ దగ్గరి వారిగా భావించే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ వ్యవహరించిన తీరు.. వారి విషయంలో జూనియర్ ఎన్టీఆర్ నియంత్రించలేకపోవడం.. చంద్రబాబు అరెస్టు సమయంలో స్పందించకపోవడం.. నారా భువనేశ్వరి పై వైసీపీ నేతల వ్యాఖ్యలను సరైన రీతిలో ఖండించకపోవడం.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో సైతం సరైన రీతిలో కామెంట్స్ చేయకపోవడం వంటి కారణాలతో జూనియర్ ఎన్టీఆర్ పై టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన భిన్న అభిప్రాయం ఏర్పడింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత లోకేష్ హవా పెరిగింది. పార్టీతో పాటు ప్రభుత్వంలో ఆయన పట్టు సాధిస్తూ వచ్చారు. అయితే లోకేష్ కు దగ్గర కావాలన్నా ఆలోచనతో ఉన్న నేతలు జూనియర్ ఎన్టీఆర్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. అందులో భాగమే అనంతపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు అంటూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి వెళ్లడం లేదు. సినిమాలపైనే పూర్తిగా ఫోకస్ పెట్టారు. పాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. ఆర్ఆర్ఆర్ సినిమా వచ్చిన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ అమాంతం పెరిగింది. దానిని రక్షించుకునే పనిలో ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్. ఎటువంటి రాజకీయ వేదికలపై కానీ.. ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు కానీ చేయడం లేదు. వివాదాస్పదం అయ్యే వాటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. చాలా రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తన సొంత సోదరి ఎన్నికల్లో పోటీ చేసినా ఎటువంటి ప్రకటన చేయలేదు. అదే సమయంలో ఏపీ ప్రభుత్వ పెద్దల నుంచి సైతం ఎన్టీఆర్ కు ఎటువంటి ఇబ్బందులు లేవు. జూనియర్ ఎన్టీఆర్ తో విభేదాలు లేవని.. మంచి సంబంధాలే ఉన్నాయని లోకేష్ చెబుతుంటారు. చాలా సందర్భాల్లో లోకేష్, జూనియర్ ఎన్టీఆర్ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు చెప్పుకున్న సందర్భాలు కూడా అధికం.అయితే టిడిపి ఎమ్మెల్యే వ్యవహార శైలి అభ్యంతరకరంగా ఉంది. సినిమా ప్రదర్శన విషయంలో ఆయన మాటలు.. తెలుగుదేశం పార్టీ మాటలు గానే ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. తారక్ ఫ్యాన్స్ ఆగ్రహానికి గురవుతున్నారు. సందట్లో సడే మియా అన్నట్టు వైసీపీ నేతలు ఇప్పుడు ఎంట్రీ ఇస్తున్నారు. అరచేతిలో సూర్యుడిని ఆపలేరు అన్నట్టే.. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను అడ్డుకోలేరని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు. అయితే ఇప్పటికే ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముసుగులో వైసీపీ నేతలు ఉన్నారని.. ఇటువంటి సమయంలో టిడిపి ఎమ్మెల్యేలు కూడా సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. లేకుంటే టీడీపీ నాయకత్వానికి, జూనియర్ ఎన్టీఆర్ మధ్య గ్యాప్ పెరగాలని కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుంది. ఇప్పుడు ఆ పార్టీ చేస్తోంది అదే. అయితే ఇది జూనియర్ ఎన్టీఆర్ కు నష్టం జరుగుతుంది. అంతకుమించి తెలుగుదేశం పార్టీకి డ్యామేజ్ జరుగుతుంది. ఇక తేల్చుకోవాల్సింది తెలుగుదేశం పార్టీయే. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

# దివ్యాంగురాలకి ఎలక్ట్రికల్ బ్యాటరీ వీల్ చైర్ అందజేత



పెద్దపల్లి కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన తిరుపతమ్మ అనే దివ్యంగురాలకి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో కాళ్లు, చేతులు, నడుము పనిచేయడం లేదని, తనకు ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనం కావాలని కోరగా, స్పందించిన జిల్లా కలెక్టర్ సంక్షేమ అధికారి వేణుగోపాల్ కి ఆదేశాలు జారీ చేసి లక్ష 20 వేల రూపాయల విలువ కలిగిన ఎలక్ట్రికల్ బ్యాటరీ వీల్ చైర్ ను తెప్పించి దివ్యాంగురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎఫ్.ఆర్.ఓ స్వర్ణలత, సంబంధిత అధికారులు, తదితరుల పాల్గొన్నారు.

# దేశగతిని మార్చనున్న ఖనిజాలు

ఓవైపు బంగారం.. మరో వైపు పెట్రోలియం .. ఈ రెండు దేశగతిని మార్చేయబోతున్నాయి. భారత దేశం 80 శాతం పెట్రోలియం ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటుంది. కేవలం 20 శాతం మాత్రమే మన దేశంలో లభిస్తోంది. అలాగే బంగారం కూడా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ప్రపంచంలో బంగారం ఎక్కువగా వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. ఈ దిగుమతుల కారణంగా మన రూపాయి విలువ తగ్గుతోంది. విదేశా మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసేలా భారీ బంగారు నిల్వలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జేఎస్ఐ) గుర్తించింది. ఇది దేశ ఆర్థిక రంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో సుమారు 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఇది బంగారం దిగుమతులపై ఆధారపడే భారత్‌కు ఊరట కలిగించే అంశం. ఒడిశా ప్రభుత్వం ఇప్పటికే మైనింగ్ పనులను ప్రారంభించి, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది.జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఒడిశాలోని నాలుగు జిల్లాల్లో 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలను గుర్తించింది. ఈ నిల్వలు దేశంలో బంగారం ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడే తీవ్రతను తగ్గించే అవకాశం ఉంది. భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారాన్ని దిగుమతి చేస్తుంది. ఇది విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని పెంచుతుంది. అధికారిక గణాంకాలు ఇంకా అందుబాటులో లేవు. అయితే, ప్రాథమిక అంచనాల ప్రకారం బంగారు నిల్వలు 10 నుండి 20 మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చని సూచిస్తున్నాయి. భారతదేశం మొత్తం బంగారు దిగుమతులతో పోలిస్తే ఇది చిన్నదే అయినప్పటికీ, దేశీయ బంగారు ఉత్పత్తిని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు.ఒడిశా ప్రభుత్వం, ఒడిశా మైనింగ్ కార్పొరేషన్, ఊఎ ఈ ఆవిష్కరణను వాణిజ్యీకరించడానికి వేగంగా పనిచేస్తున్నాయి. దేవ్‌ఘర్ జిల్లాలోని మొదటి బంగారు మైనింగ్ బ్లాక్ వేలానికి సిద్ధమవుతోంది. నిక్షేపం నాణ్యత, దాని మైనింగ్ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి ఉ3 నుండి ఉ2 స్థాయిల వరకు వివరణాత్మక డ్రిల్లింగ్, నమూనా సేకరణ జరుగుతోంది.ఈ బంగారు నిక్షేపాన్ని వాణిజ్యపరంగా తవ్వితే, స్థానిక ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి, సేవల విస్తరణకు వీలు కల్పిస్తుంది. భారతదేశం బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఒడిశాను ఇనుప ఖనిజం, బాక్సైట్‌లకు మాత్రమే కాకుండా బంగారు కేంద్రంగా గుర్తించవచ్చు. ఒడిశాలో ఇప్పటికే భారతదేశంలోని క్రోమైట్‌లో 96శాతం, బాక్సైట్‌లో 52శాతం ఇనుప ఖనిజ నిల్వలు 33శాతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా బంగారు గనులు కూడా ఈ లిస్ట్‌లోకి వచ్చి చేరాయి.దర్యాప్తు, ప్రయోగశాల విశ్లేషణ తుది నివేదిక అందాల్సి ఉంటుంది. ఆ తర్వాత సాంకేతిక కమిటీల ద్వారా వాణిజ్య సాధ్యాసాధ్యాల మూల్యాంకనం చేస్తారు. పారదర్శక వేలం, పెట్టుబడి ఆకర్షణ. పర్యావరణ, సామాజిక ప్రభావ అధ్యయనం చేస్తారు. మొత్తంమీద ఒడిశాలో ఈ బంగారు నిక్షేపాల ఆవిష్కరణ భారతదేశ మైనింగ్ వ్యూహంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించగలదు. స్థానిక ప్రజలకు ఆర్థికంగా వరం కాగలదు.స్థానిక ఉత్పత్తి ద్వారా ఈ భారం తగ్గవచ్చు. మైనింగ్ కార్యకలాపాలు స్థానికులకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి, ఒడిశా ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. ఒడిశా ప్రభుత్వం ఈ బంగారు నిల్వలను సద్వినియోగం చేసుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. మైనింగ్ పనులు ప్రారంభించడంతోపాటు, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. పారదర్శకమైన వేలం విధానం ద్వారా సమర్థవంతమైన కంపెనీలకు మైనింగ్ హక్కులు కేటాయించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఆధునిక మైనింగ్ సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. మైనింగ్ ఆదాయాన్ని ఒడిశాలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి వినియోగించవచ్చు.భారత్ ప్రపంచంలో అతిపెద్ద బంగారం దిగుమతి దేశాల్లో ఒకటి. 2024లో భారత్ దాదాపు 800 మెట్రిక్ టన్నుల బంగారాన్ని దిగుమతి చేసినట్లు అంచనా. ఒడిశాలో 20 మెట్రిక్ టన్నుల నిల్వలు ఈ దిగుమతి భారాన్ని కొంతమేర తగ్గించవచ్చు. స్థానిక ఉత్పత్తి ద్వారా విదేశీ మారక ఖర్చు తగ్గడం వల్ల రూపాయి విలువ స్థిరీకరణకు దోహదం చేస్తుంది. స్థానిక ఉత్పత్తి పెరిగితే, దేశీయ మార్కెట్లో బంగారం ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. భవిష్యత్తులో అధిక ఉత్పత్తి సాధ్యమైతే, భారత్ బంగారం ఎగుమతి దేశంగా మారే అవకాశం ఉంది.

## నేడు ప్రపంచ దోమల దినోత్సవం

### –దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




ప్రపంచ దోమల దినోత్సవాన్నిప్రతి సంవత్సరం ఆగస్టు 20 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆరోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుతారు. దోమ.. పేరు లాగే చిన్నగా ఉంటుంది. కానీ, అది వేసే కాటుతో ఏటా లక్షలాది మరణాలు సంభవిస్తున్నాయి. ఆడ దోమ కుట్టి మలేరియా వ్యాధికి కారకురాలై.. ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తోంది. వానాకాలం వస్తే చాలు.. విజృంభిస్తూ మనుషుల ప్రాణాలు తోడేస్తోంది. ఎన్ని రకాల కాయిల్స్, మందులు వాడినా, చివరికి దోమ తెరలు కట్టుకున్నా ప్రయోజనం ఉండటం లేదంటేనే అర్థం చేసుకోవచ్చు.. పరిస్థితి ఎలా ఉందో. అయితే, ఇక్కడో విషయం చెప్పుకోవాలి. దోమల నివారణకు ప్రభుత్వ చర్యలేకాక, ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలి. వీటి కట్టడి కోసమే ఈ రోజును ఏటా నిర్వహిస్తున్నారు.అసలు ఆగస్టు 20నే ఎందుకంటే.. మలేరియా ఆడ అనాఫలిస్ దోమ కుట్టడంతో వ్యాపిస్తుంది. మల, అరియా అనే రెండు ఇటాలియన్ పదాల కలయికతో మలేరియా అనే పదం పుట్టింది. దీనికి చెడ్డగాలి అనే అర్థం వస్తుంది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త ఈ రోజునే కనుగొన్నారు. దీంతో ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. దోమ మనిషిని కుట్టినపుడు మలేరియా పరాన్నజీవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ క్రిమి స్పోరో జాయిట్స్‌గా మారుతుంది. అవి మీరో జాయిట్స్‌గా మారి కాలేయం, ఎర్రరక్త కణాలలోకి ప్రవేశిస్తాయి. మీరోజాయిట్స్ దశలో మలేరియా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.వేపనూనెతో దోమలను ఇలా తరిమికొట్టండి...వేపనూనె, కొబ్బరి నూనెను సమపాళ్లల్లో తీసుకొని పడుకునే ముందు శరీరానికి అప్లై చేసుకోవాలి. అలా చేస్తే దాదాపు ఎనిమిది గంటల పాటు వేపనూనె ప్రభావంతో దోమలు మీ దరిచేరకుండా ఉంటాయి.దోమలను తరిమికొట్టేందుకు సహజపద్ధతులను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వేపనూనె దోమల పాలిట శత్రువు, మస్కిటో కాయిల్స్, స్ప్రేల బదులు వేపనూనెను వాడితే దోమలను నివారణ సహజ పద్ధతులతోనే సాధ్యం అవుతుందని ప్రకృతి ప్రేమికులు పేర్కొంటున్నారు. అయితే వేపనూనెను దోమల నియంత్రణకు ఎలా వాడాలో చూద్దాం. ముందుగా వేపనూనె, కొబ్బరి నూనెను సమపాళ్లల్లో తీసుకొని పడుకునే ముందు శరీరానికి అప్లై చేసుకోవాలి. అలా చేస్తే దాదాపు ఎనిమిది గంటల పాటు వేపనూనె ప్రభావంతో దోమలు మీ దరిచేరకుండా ఉంటాయి. ముఖ్యంగా వేపనూనే శరీరానికి ఎలాంటి హానీ కలిగించదు. అలాగే వేప నూనె ప్రభావంతో దోమలు ఆ ప్రదేశం నుంచి దూరమవుతాయ. అయితే ఈ విషయాన్ని ప్రముఖ జర్నల్ ఆఫ్ అమెరికన్ మస్కిటో కంట్రోల్ అసోసియేషన్ జర్నల్ ప్రచురించడం విశేషం..అంతేకాదు వేపనూనెలో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాండీ ప్రోటోజోల్ గుణాలు ఉన్నాయి. అలాగే వేపనూనెలో కాస్త దూదిని ముంచి ఇంట్లోని ప్రతి గదిలో నాలుగు మూలలా పెడితే దోమలు ఆ గదిలోకి రావు. అలాగే నిలువఉన్న నీళ్లలో వేపనూనెను చల్లితే దోమలు వృద్ధిని అరికట్టవచ్చు.=

## ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

### –నేడు భారత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి



రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే... భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు రాజీవ్ గాంధీ, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ – నెహ్రూ కుటుంబము నుండి మూడవ వాడు). 1984 , అక్టోబరు 31 న తల్లి మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. 1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ – ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా ఆగస్టు 20,1944న రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైలట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ సంవత్సరంలో ఒక ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. దాంతో ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీని తన రాజకీయవారసునిగా చేయాలని భావించి రాజీవ్‌ను పరిపాలనా వ్యవహారాలలో తనకు తోడుగా వుండమని కోరడం జరిగింది. భార్య సోనియాగాంధీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, తల్లి కోరిక మేరకు రాజీవ్‌గాంధీ రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1984వ సంవత్సరం అక్టోబర్ నెలలో తన అంగరక్షకుల చేత ఇందిరా గాంధీ హత్య గావించబడడంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడంతో చాలాకాలంపాటు రాజకీయాలకు దూరంగా వుండటం, అనుభవం లేకపోవడం వంటి కారణాల వల్ల రాజీవ్‌గాంధీ ఎక్కువ కాలం పరిపాలన సాగించలేడని అందరూ భావించారు. కానీ, వారందరి నమ్మకాలను వమ్ము చేసే విధంగా రాజీవ్ పూర్తికాలం పదవిలో కొనసాగడమేకాక, పరిపాలనా పరంగా పలుమార్పులు తీసుకురావడమేకాక, ఆధునిక రీతికి తగ్గట్లుగా పాలించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు రాజీవ్. భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అత్యంత పిన్నవయస్కునిగా చరిత్ర సృష్టించారు రాజీవ్‌గాంధీ. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పులకనుగుణంగా భారతదేశాన్ని ముందుకు నడిపించిన సమర్థనాయకుడు రాజీవ్‌గాంధీ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ ఆవశ్యకతను, భవిష్యత్తులో అది పోషించబోయే పాత్రను ముందుగానే ఊహించిన రాజీవ్ గాంధీలోని దార్శనికుడు, ఆ రంగానికి ప్రాధన్యమిచ్చాడు. కానీ, 'బోఫోర్స్' కంపెనీ నుండి ఆయుధాలు కొనడంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు రాజీవ్‌గాంధీ ఎదుర్కోవడం వంటి కారణాల వల్ల 1989వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఎదుర్కోవలసి వచ్చింది. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా 'జనతాదళ్' ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ పూర్తికాలం కొనసాగలేకపోయింది. దాంతో 1991వ సంవత్సరం లో మళ్ళీ ఎన్నికలు రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో రాజీవ్ గాంధీకి అనుకూల సూచనలు కనపడ్డాయి. 1991వ సంవత్సరం మే21వ తేదీన తమిళనాడులో 'శ్రీ పెరంబుదూర్' కు ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన రాజీవ్‌గాంధీ సభావేదికవైపుగా వెళుతుండగా ఎల్.టి.టి.ఈ 'ఆత్మాహుతిదళం' కు చెందిన మహిళ ఆయనకు దండ వేయడానికి వచ్చి బెల్టుబాంబు పేల్చడంతో రాజీవ్‌గాంధీ అక్కడికక్కడే మరణించారు. రాజీవ్ శరీరం ముక్కలు ముక్కలు కాగా, ఆయన కాలిబూటును బట్టి ఆయన శరీరాన్ని గుర్తించవలసి వచ్చింది. అంతకు ముందు రాజీవ్ ప్రధానిగావున్న సమయంలో శ్రీలంకలో ఎల్.టి.టి.ఈ తో పోరాటానికి భారతసైన్యాన్ని పంపడానికి వ్యతిరేకంగా ఎల్.టి.టి.ఈ టైగర్లు యీ విధంగా రాజీవ్‌గాంధీని హత్యచేసి పగ తీర్చుకున్నారు. రాజివ్ మరణాంతరం భారతదేశ విశిష్ట పురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం 1991లో ప్రకటించింది. ఈయన వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది.

## అందుబాటులోకి సిద్ధిపేట రైల్వే స్టేషన్

మెదక్, ఆగస్టు 19, సిద్దిపేట జిల్లాలోనే కొమురవెల్లి మల్లన్న క్షేత్రం ఎంత ప్రసిద్ధి చెందిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక్కడ ప్రతీ సంవత్సరం పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తారు. అది కూడా మూడు నెలల పాటు ఉంటుంది. ఈ సంవత్సరం సంక్రాంతి సమయంలో మొదలై ఉగాది వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే అక్కడకు వెళ్లాలంటే ప్రస్తుతం బస్సు కనెక్టివిటీ మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఉన్నా.. నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఇక్కడ హాల్ట్ ఏర్పాటు చేయలేదు.సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఓ శుభవార్త అందించింది. ప్రతి ఏటా మూడు నెలల పాటు జరిగే కొమురవెల్లి జాతరకు వేలాదిమంది భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు. ఇప్పటివరకు ప్రధానంగా బస్సు రవాణాపై ఆధారపడిన భక్తులకు ఇకపై రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం తన ఎక్స్ ఖాతాలో వివరాలు పంచుకున్నారు.కొమురవెల్లిలో నిర్మాణంలో ఉన్న కొత్త రైల్వే హాల్ట్ స్టేషన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్‌లో రైళ్లు త్వరలో ఆగుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తయ్యాయని.. కేవలం ఐదు శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్లాట్‌ఫాం షెల్టర్, హై లెవల్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం స్టేషన్ భవనం ఆర్కిటెక్చరల్ పనులు జరుగుతున్నాయి. ఈ రైల్వే హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత సులభమవుతుంది.కొమురవెల్లి రైల్వే ప్రాజెక్ట్, భక్తులకు సులభమైన రవాణా మార్గాన్ని కల్పించడమే కాకుండా.. స్థానిక రవాణా వ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్టు.. ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని చాటి చెబుతుందని కిషన్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. దేశంలోని మతపరమైన ప్రదేశాలను రైలు మార్గాలతో అనుసంధానించడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం. త్వరలోనే ఈ హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వచ్చి.. భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుది.ఇదిలా ఉండగా.. కొమురవెల్లి వద్ద కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి గతేడాది రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి మంజూరు చేసింది. ఇది మనోహరాబాద్– కొత్తపల్లి మార్గంలో.. లక్డారం, దుద్దెడ స్టేషన్ల మధ్య ఉంది. కేంద్రప్రభుత్వం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ అప్పుడు కిషన్ రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ రైల్వే స్టేషన్ కొమురవెల్లి మల్లన్న భక్తులకు ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన బహుమతి.. ఇది ప్రతి సంవత్సరం జాతరను సందర్శించే లక్షలాది మంది భక్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది' అని ఆయన అన్నారు.

## అమ్మకానికి జగన్ అన్న ఇళ్లు

గుంటూరు, ఆగస్టు 19, గత ప్రభుత్వం పేద ప్రజలకు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలను మంజూరు చేసింది. ఆ స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం అందించింది. పెద్ద పెద్ద కాలనీలను ఏర్పాటు చేసి వాటికి జగనన్న కాలనీలు అని పేరు పెట్టారు. అయితే సాధారణ ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జగనన్న కాలనీల్లో పనులు ఎక్కడవక్కడే నిలిచిపోయాయి. ఈ కాలనీల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలంటే చాలా పెద్ద ఎత్తున నిధులు అవసరం కావడంతో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. దీంతో కాలనీల్లో మౌళిక సదుపాయాలలేమితో ఇళ్లలో ఉండేందుకు స్థానికులు ఇష్టపడటం లేదు.ఈ క్రమంలోనే తెనాలి పట్టణ పరిధిలోని నేలపాడు జగనన్న కాలనీలో ఉన్న ఇంటిని ఓ లబ్దిదారుడు ఏకంగా ఓఎల్‌ఎక్స్‌లో విక్రయానికి పెట్టడం ఆసక్తికరంగా మారింది. అప్పులు చేసి నిర్మించుకున్న ఇంటిలో ఉండలేక ఇంటిని అమ్మేస్తున్నట్లు లబ్దిదారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నేలపాడు కాలనీకిలో ఓ ఇంటిని తొమ్మది లక్షల రూపాయలకు బేరం పెట్టారు. అయితే ఏకంగా ఓఎల్‌ఎక్స్ లో విక్రయానికి పెట్టడంపై తెనాలి పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. గతంలోనే చాలామంది తమకు వచ్చిన ఇంటి స్థలాలను విక్రయించుకున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ ధరకు ఇల్లు, ఇంటి స్థలాలు వస్తుండటంతో కొంతమంది కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. ఇల్లు అయితే తొమ్మిది లక్షల రూపాయల నుండి పన్నెండు లక్షల రూపాయల వరకూ విక్రయిస్తుండగా ఇంటి స్థలాన్ని మూడు లక్షల రూపాయల నుండి ఆరు లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారు. గత ప్రభుత్వం పట్టణ ప్రాంతంలో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర స్థలాన్ని పేదలకు ఇచ్చింది. గుంటూరు జిల్లాలో ఓఎల్‌ఎక్స్ లో జగనన్న కాలనీ ఇల్లు ప్రత్యక్ష కావడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది

# జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేది ఫోటోగ్రఫీ

## జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.

## సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు,ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు,ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మనముందుంచుతుందని అన్నారు ఒకే ఫ్రేమ్లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది.





సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్షాప్లు నిర్వహించి, వారికి ఫోటోగ్రఫీ లో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు,ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు,సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భముగా గుర్తుచేశారు,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్ ,టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్ ,టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ ,టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్,జనరల్ సెక్రిటర్ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు , పాత్రికేయులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు :గూా

# ఫ్యూచర్ సిటీటూ అమరావతి

హైదరాబాద్, ఆగస్టు 19, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీని.. వచ్చే వెయ్యేళ్ల అవసరాలను తీర్చేలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీలోని అమరావతికి మధ్య 8 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడ మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఇక వీటితో పాటు ఫోర్త్ సిటీని మచిలీపట్నంలోని బందరు పోర్టుకు అనుసంధానించాలని నిర్ణయించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోందని నిపుణులు అంటున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని, రాబోయే 1000 సంవత్సరాల వరకు అనువైన నమూనా నగరంగా దీనిని రూపొందించాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఈ క్రమంలో.. ఫ్యూచర్ సిటీని ఆంధ్రప్రదేశ్లోని అమరావతితో అనుసంధానించడానికి 8 లైన్ల గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. ఈ రహదారి నిర్మాణం వల్ల హైదరాబాద్, విజయవాడ మధ్య దూరం సుమారు 70 కిలోమీటర్ల వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), రీజినల్ రింగ్ రైల్, ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్టులను సముద్ర ఓడరేవులతో అనుసంధానిస్తే.. జాతీయ మరియు అంతర్జాతీయ వాణిజ్యం పెరగడంతో పాటు బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారులను ఆకర్షించడం సులభమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.అందులో భాగంగానే.. ఫ్యూచర్ సిటీని ఏపీలోని మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించాలని అధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఆర్ఆర్ఆర్ వెంట రెండు డ్రై పోర్టులను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. వీటిని మెదక్, చౌటుప్పల్ లేదా ఖమ్మం వద్ద నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారురాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యంతో.. తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ పాలసీ డాక్యుమెంట్ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈ పత్రంలో రాష్ట్రాన్ని కోర్ అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి.. వాటిని వరుసగా సర్వీస్, ఇండస్ట్రియల్, వ్యవసాయ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించింది. ఈ డాక్యుమెంట్ను వచ్చే డిసెంబర్ 9న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ రోజు కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం కావడంతో ఈ ప్రకటనకు ప్రాధాన్యత లభించింది.

# పీడిస్తున్న ఎరువుల కొరత

అదిలాబాద్, ఆగస్టు 19, మంచిర్యాల జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా రైతులపై కొత్త రకమైన భారం పడుతుంది. వ్యవసాయానికి అవసరమైన ప్రధాన ఎరువులు(యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటా ష్ ) కావాలంటే వాటితో పాటు లింకు ప్రోడ్కట్స్ తప్పనిసరిగా కొనాలంటూ బలవంతపు షరతులు విధిస్తున్నారు వ్యాపా రులు, కంపెనీ నిర్వాహకులు.దీనితో రైతులపై భారం తప్పడం లేదు. లింకు వద్దంటే హోల్ సేల్ వ్యాపారి ఎక్కువ ధరకు ఎరువులను రిటైలర్ కి పంపిస్తుండటంతో రైతులకు మరికొంత కలిపి అమ్ముతున్నారు. ఏ లారీలోనైనా ప్రధాన ఎరువుకు 10 నుంచి 15 శాతం లింకు ఎరువులను పంపుతున్నారు.హోల్ సేల్ వ్యాపారులు రిటైల్ డీలర్లకు లింకు పెడితే.., ఎరువుల దుకాణాల్లోకి వెళ్లిన రైతుకు, ఒక సంచి యూరియా కావాలంటే, ఫలానా బయో ఫర్టిలైజర్ కూడా కొనాలని, డీఏపీకి తోడు ఈ బలం ప్రొడక్టు తీసుకో వాలి అని చెప్పే పరిస్థితి ఏర్పడింది. సొసైటీలకు వస్తున్న ఎరువులు కొంతే అవుతుండటంతో రైతులు ప్రైవేటులో తీసుకోవాల్సిన దుస్థితి. దీనితో రైతు వద్దకు వచ్చిన ప్రధాన ఎరువు బిల్లు కంటే, లింకు ప్రోడకట్స్ వల్లే మొత్తం ఖర్చు రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతోందని బాధపడుతున్నారు.తులకు అంటగడుతున్న చాలా ప్రొడక్టులు ఏ ఉపయోగం ఇవ్వకపోవడంతో రైతు పెట్టిన ఖర్చు వృధా అవుతోంది. దీనితో ఎరువులకే అదనపు ఖర్చు పెట్టిన రైతు విత్తనాలు, పురు గు మందుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవైపు సరైన ఎరువులు సమయానికి అందకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింకు ప్రొడక్టులపై 40 నుంచి 60 శాతం వరకు లాభం వస్తుండటంతో వాటిని బలవంతంగా రైతులపై మోపుతున్నారని సమా చారం. కంపెనీ టార్గెట్లు నెరవేర్చడమే లక్ష్యం గా వ్యాపారులు రైతును వంచిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కంపె నీలు ఇచ్చే అవసరం లేని లింకు ప్రొడక్టులను అమ్మడం వల్ల హోల్ సేల్ డీలర్లకు కమిష న్లు, విహారయాత్రల,అధిక మొత్తంలో ప్రొడక్టు అమ్మితే తక్కువ ధరకు ఎరువులను ఇవ్వడమో లేదా ఒక ప్రొడక్టుకు మరో ప్రొడ క్టు ఉచితంగా ఇస్తుండటంతో వ్యాపారులు సైతం రైతులకు లింకు పెట్టి ఎరువులను విక్రయిస్తున్నారు. దీనితో అటు కంపనీలకు, ఇటు వ్యాపారులు లాభాలు గడిస్తున్నారుఎరువులు హోల్ సేల్ వ్యాపారులపై సం బంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో వారు ఆడిందే ఆటలా సాగుతోంది. లింకు పెడుతున్నారని రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చినా, సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. చాలా సందర్భాల్లో తనిఖీలు జరిగినా అవి కేవలం ఫార్మాలిటీగానే ముగించేస్తున్నారు. కేసులు చేసుడే మరచిపోయారు. దీనితో లింకు ఎరువుల దందా నిరాటంకంగా కొనసాగుతోంది.వ్యాపారుల ఇన్ వాయిస్లు పరిశీలించి, అవి ఎక్కడికి పంపుతున్నారు, ప్రధాన ఎరువుకు లింకు ప్రొడక్టు ఏం పెడుతున్నారు, రైతులు వాటిని కోరుకుంటున్నారా!

# భారీగా తగ్గనున్న మెడికల్ కేర్ ప్రొడక్ట్స్

ముంబై, ఆగస్టు 19, భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ పతాకం ఆవిష్కరించిన ప్రధాని నరేంద్రమోదీ.. భారత ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. దీపావళికి డబుల్ ధామాకా ఇస్తామని ప్రకటించారు. జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) విధానంలో కీలక సంస్కరణలను ఈ దీపావళి నాటికి అమలు చేస్తామని తెలిపారు. ఈ సంస్కరణలు సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య మరియు చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ఊరట కలిగించనున్నాయి.

ఈ మార్పుల ద్వారా రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గనున్నాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా జీఎస్టీ వ్యవస్థ సరళీకరణ జరుగుతుందని మోదీ సూచించారు.ప్రధానమంత్రి మోదీ ప్రకటన ప్రకారం, జీఎస్టీ విధానంలో "తదుపరి తరం సంస్కరణలు" (జీఎస్టీ 2.0) ఈ దీపావళి నాటికి అమలులోకి వస్తాయి. ప్రస్తుత జీఎస్టీ నిర్మాణంలో ఐదు పన్ను స్లాబ్లు (0%, 5%, 12%, 18%, 28%), విలాసవంతమైన, హానికర వస్తువులపై అదనపు సెస్ ఉన్నాయి. సంస్కరణలతో స్లాబ్లు సరళీకరించనున్నారు. దీంతో ప్రస్తుత 12% స్లాబ్ను రద్దు చేసి, ఈ స్లాబ్లోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్లకు బదిలీ చేయాలనే ప్రతిపాదన ఉంది. దీనివల్ల జీఎస్టీ నిర్మాణం సరళమవుతుంది. రోజువారీ వినియోగ వస్తువులు, గృహోపకరణాలు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గనున్నాయి. 28% స్లాబ్లోని వస్తువులలో 90% వస్తువులు 18% స్లాబ్కు, 12% స్లాబ్లోని 99% వస్తువులు 5% స్లాబ్కు మారే అవకాశం ఉంది. విలాసవంతమైన మరియు హానికర వస్తువులపై విధించే కంపెన్సేషన్ సెస్ను 40% ఏకరీతి రేటుగా మార్చాలని ప్రతిపాదన. ఇది ప్రస్తుత సెస్ రేట్లను (1% నుంచి 290% వరకు) సరళీకరిస్తుంది. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలను పరిష్కరించడానికి ఇన్వర్టెడ్ డ్యూటీ నిర్మాణాన్ని సరిచేయడం, రిఫండ్ ప్రక్రియలను సరళీకరించడం లక్ష్యంగా ఉంది.ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వస్తువుల జాబితాను పేర్కొనకపోయినప్పటికీ, నిపుణుల అంచనాల ప్రకారం.. కొన్ని రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహ వినియోగ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి జీఎస్టీ తగ్గవచ్చు. ఫ్రూట్ జ్యూస్లు, బటర్, చీజ్, కండెన్స్డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్ల వంటి ఉత్పత్తులు 12% లేదా 28% నుంచి 5% లేదా 18% స్లాబ్కు మారవచ్చు. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్లు, డయాగ్నస్టిక్ కిట్ల వంటి ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గే అవకాశం ఉంది. ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై ప్రస్తుత 18% జీఎస్టీని 12% లేదా 5%కి తగ్గించాలని చర్చలు జరుగుతున్నాయి, దీనివల్ల బీమా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 10 రూపాయల లోపు ధర ఉన్న ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు (షాంపూ, సబ్బు వంటి చిన్న సాచెట్లు) 5% స్లాబ్లోకి వచ్చే అవకాశం ఉంది.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధి, సామాన్య ప్రజల జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ధరల తగ్గింపు వల్ల వినియోగం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది. లాఫర్ కర్వ్ సిద్ధాంతం ప్రకారం, తగ్గిన పన్ను రేట్లు ఎక్కువ మందిని జీఎస్టీ వ్యవస్థలోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరళీకృత పన్ను విధానం, తగ్గిన రేట్లు వ్యాపార వ్యయాలను తగ్గిస్తాయి, దీనివల్ల ఈ రంగం బలోపేతమవుతుంది. అయితే పన్ను రేట్ల తగ్గింపు వల్ల ప్రభుత్వ ఆదాయంలో సుమారు 0.15% జీడీపీ నష్టం (500 బిలియన్ రూపాయలు) జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

అయితే, దీర్ఘకాలంలో వినియోగం, పన్ను వసూళ్ల పెరుగుదల ఈ నష్టాన్ని భర్తీ చేస్తుందని భావిస్తున్నారు.ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రెండు స్లాబ్ల విధానం ద్వారా వ్యాపారాలకు నియమ నిబంధనలు సరళమవుతాయి, పన్ను వివాదాలు తగ్గుతాయి. రోజువారీ వస్తువుల ధరల తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సెస్ రద్దు, రేట్ల సరళీకరణ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

# రోడ్కెక్కుతున్న రైతులు

# యూరియ కొరత పాపం ఎవరిది

హైదరాబాద్, ఆగస్టు 19, లంగాణ రాష్ట్రం ప్రస్తుతం యూరియా సంక్షోభంలో చిక్కుకుంది. విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారని, వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ, ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు డిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఉండగా, రాష్ట్రంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్రం నుంచి ప్రతినిధి వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన యూరియా కేటాయింపులను తీసుకు రావడంలో విఫలమయ్యారని, రైతుల బాధలు పట్టించుకోవడం లేదని విమర్శలకు దిగుతున్నారు.

మరోవైపు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తూ యూరియా నిల్వలను ఏవిధంగా ఉపయోగించుకోవాలని విషయాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణరావుతో కలిసి కలెక్టర్లతో హుటాహుటిన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాలని ప్రభుత్వం చెబుతోంది.చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని తెలిపారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నులయూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలన్నారుజియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కూడా ఒక కారణమని చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని ప్రభుత్వం చెబుతున్నది.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారు.వ్యవసాయం కోసం కేటాయించిన యూరియాను పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం ఉంది. వీటిని కట్టడి చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలకు పూనుకుంది. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్లు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని,మండలాల వారీగా సాగుకు అనుగుణంగా ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని కూడా తెలిపారుప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా అని కూడా పరిశీలించాలన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలనికూడా తెలిపారు.ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## నిద్రపోతున్న ఆరోగ్యశాఖ

## తెలంగాణలో భారీగా పెరిగిన ఆబార్షన్లు

హైదరాబాద్, ఆగస్టు 19, కొంతమంది సంతానం కోసం ఆరాటపడుతూ ఉండగా.. మరికొంతమంది సంతానం కావద్దని అబార్షన్లు చేసుకుంటూ ఉన్నారు. ఇలా చేసుకుంటూ ఉండే వారి సంఖ్య గతంలో కంటే ఇప్పుడు బాగా పెరిగిపోయిందని కొన్ని లెక్కలను బట్టి చూస్తే తెలుస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 11 నుంచి 12 లక్షల వరకు అబార్షన్లు జరుగుతున్నట్లు కొన్ని లెక్కలను బట్టి చూస్తే అర్థమవుతుంది. అయితే ఇటీవల బయటపెట్టిన ఓ నివేదిక ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఎక్కువగా అబార్షన్లు పెరిగాయని తేలింది. ఆ వివరాలు లోకి వెళ్తే..కొంతమంది గర్భం వద్దనుకునేవారు.. ఇతర సమస్యలు ఉన్నవారు అబార్షన్లు చేయించుకుంటూ ఉంటారు. అయితే ఎక్కువ శాతం గర్భనిరోధం కోసమే అబార్షన్లు అవుతున్నట్లు తేలుతుంది. 2020-21 సంవత్సరంలో తెలంగాణలో 1578 అబార్షన్లు జరగగా.. 2024-25 సంవత్సరంలో 16,059 అబార్షన్లు జరిగాయి. అంటే గత మూడేళ్లలో 917% కేసులు పెరిగాయి. అదే ఆంధ్రప్రదేశ్లో 2024 -25 లో 10,676 కేసులు నమోదయ్యాయి. అబార్షన్లపై తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక అవగాహనలు కల్పిస్తున్నారు. గర్భం రాకుండా ఉండడానికి రక్షణ చర్యలు ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు. కొందరు అబార్షన్ల వైపు పోకుండా మాత్రాలను వేసుకోవాలని సూచిస్తున్నారు. కానీ అనుకోకుండా వచ్చిన గర్భం వల్ల కూడా ఈ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రక్షణ చర్యలను ఏర్పాటు చేసుకోవడంలో విఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో అత్యధికంగా 25, 884 కేసులు నమోదయ్యాయి. అయితే అబార్షన్లు ఎక్కువగా కావడం వల్ల మహిళల్లో అనేక రకాల సమస్యలు వచ్చే అవకాశముంది. దీనిపై తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఎక్కువ శాతం పట్టణాలు, నగరాల్లో ఉండేవారు అబార్షన్లు చేయించుకున్నట్లు తెలుస్తోంది.

# 22 వ తేదీన జరిగే వైద్య శిబిరమునకు ప్రభుత్వ విప్ కు ఆహ్వానం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ టి యు డబ్ల్యూ జే హెచ్ -143 ప్రెస్ క్లబ్ పాత్రికేయులు మంగళవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ

సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫిక్ శుక్రవారం రోజున జరిగే ఉచిత మెగా వైద్య శిబిరానికి రావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం పలికారు.

వైద్య శిబిరం నిర్వహణపై క్లుప్తంగా వివరించారు. దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణు పాల్గొన్నారు.

# పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

**రైతులు ఆందోళన చెందవద్దు**

**యాజమాన్య పద్ధతులు పాటించి.. ఎరువులు వినియోగించాలి**

**జిల్లాలో ఎరువుల కొరత లేదు**

**వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి.. రైతులకు సేవలందించాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**


**వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 19 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

## తెలంగాణస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 19 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దు.

వివిధ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం దయచేసి చేయొద్దు..తెలంగాణా రాష్ట్రము లో మరియు వికారాబాద్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ ఆఫీసుల్లో కానీ స్కూల్లో కానీ సంఘ భవనాల్లో కానీ పునరావాసం పొందాలని మనవి. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సహాయ సహకారాలను పొందండి ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని మనవి..

ఏ గ్రామంలోనైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్న కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలి.మీ. గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే.. తెలంగాణా రాష్ట్ర స్పీకర్ ప్రజల క్షేమం కోరుతూ తెలిపారు

# గణేష్ మండపం... కండిషన్స్ అప్లై

హైదరాబాద్, ఆగస్టు 19, హైదరాబాద్‌లో గణేష్ మండపం ఏర్పాటు చేయడానికి కింది అనుమతులు , నిబంధనలు పాటించాలి. ఈ రోజుల్లో ప్రతి గల్లీలో ఓ మండపం పెడుతున్నారు. ఈ క్రమంలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పై చాలా మందికి స్పష్టత లేదు. గణేష్ విగ్రహాలనుపబ్లిక్ ప్లేస్‌లలో ఏర్పాటు చేయడానికి సంబంధిత డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ముందస్తు రాత అనుమతి తప్పనిసరి. ఆన్‌లైన్ ద్వారా ప్రబిబిజాఃః//ౡౡౡ.బిజాపీశ్రీతిఇవ.నటీఅ.తిని వెబ్‌సైట్‌లో ఇంటిమేషన్ ఫారమ్ సమర్పించాలి. అయితే అపార్ట్‌మెంట్లలో , ప్రైవేట్ ఇళ్లల్లో పబ్లిక్ కు యాక్సెస్ లేని విగ్రహాలకు ఈ నిబంధనలు వర్తించవు. మండపం ఏర్పాటు చేసే స్థలం ప్రైవేట్ లేదా ప్రభుత్వ భూమి అయినా, ల్యాండ్‌ఓనర్ నుండి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పనిసరి. అనధికార విద్యుత్ కనెక్షన్లు నిషిద్ధం. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఱుూూఆఅ) నుండి అధికారిక విద్యుత్ కనెక్షన్ సర్టిఫికేట్ సమర్పించాలి. సీరియల్ లైటింగ్ లేదా డెకరేషన్ లైటింగ్ మండపం వెలుపల నిషిద్ధం ఒక్కో మండపంలో రెండు బాక్స్-టైప్ లౌడ్‌స్పీకర్లు మాత్రమే అనుమతిస్తారు. రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్‌స్పీకర్లు లేదా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లు ఉపయోగించకూడదు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం శోభాయాత్ర సమయంలో ఆవిలు ఏర్పాటు చేయడం నిషిద్ధం.

నిర్వాహకులు తగిన గుర్తింపు కార్డులు, బ్యాడ్జీలతో వాలంటీర్లను నియమించాలి, వీరు దర్శనం కోసం వచ్చే భక్తుల క్యూలను నిర్వహించడం, భద్రతను కాపాడడం ,ఫైర్ సేఫ్టీ చర్యలను పాటించడం చేయాలి. మండపం వద్ద 24 గంటలు కనీసం ఒక వాలంటీర్ ఉండేలా చూడాలి. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. మండపాలు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా లేదా పబ్లిక్ ఆర్డర్‌కు భంగం కదించకుండా ఏర్పాటు చేయాలి. శోభాయాత్రల కోసం పోలీసు క్లియరెన్స్‌లో నిర్దేశించిన రూట్‌లు, టైమింగ్‌లను ఖచ్చితంగా పాటించాలి. ఆన్‌లైన్ దరఖాస్తు కోసం ప్రబిబిజాఃః//ౡౡౡ.బిజాపీశ్రీతిఇవ.నటీఅ.తిని లో దరఖాస్తు చేయవచ్చు మండపం నిర్వాహకుల తమ కమిటీ వివరాలు, బాధ్యతలు వహించే వ్యక్తుల వివరాలు, ఫోన్ నంబర్‌లను మండపంలో ప్రదర్శించాలి. సమస్యలు ఎదురైతే, స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించవచ్చు లేదా హైదరాబాద్ సిటీ పోలీస్ హెల్ప్‌లైన్ 8712665785ను సంప్రదించవచ్చు. గత ఏడాది అనుమతి పొందిన గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇచ్చింది. కాలనీలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలలో మండపాలకు పోలీసు అనుమతి అవసరం లేదు, కానీ స్థానిక పోలీసు స్టేషన్‌కు ముందస్తు సమాచారం ఇవ్వాలి.

# ఇల్లంతకుంట మండల సమాఖ్య సేవలు ఆదర్శనీయం

**ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డు స్వీకరించడం అభినందనీయం**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కలెక్టర్ ను కలిసిన డీఆర్డీఓ, ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 19 (ప్రజాబలం ప్రతినిధి)**ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు ఆదర్శనీయమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డును ఈ నెల 14వ తేదీన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ నుంచి డీఆర్డీఓ, ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ, క్రమం తప్పకుండా మీటింగ్ల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంపై అభినందించారు. మహిళా సంఘాలకు ఇలాగే సేవలందిస్తూ మహిళలందరూ ఆర్థికంగా రాణించేలా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పథకాల లబ్ధి మహిళలకు చేకూరేలా సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఆదర్శ మండల సమాఖ్య ను ఆదర్శంగా తీసుకుని మిగతా సంఘాలు సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అవార్డు తీసుకున్న డీఆర్డీఓ, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా, ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య బాధ్యులు ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.ూూ

# నేడే అమ్మవారి ఆలయం వద్ద కమాన్ పూజా పండగ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 19( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / పట్లూర్ గ్రామంలో 20/8/2025 నాడు శ్రీ దుర్గా దేవి అమ్మ వారి ఆలయంలో అమ్మ వారి విగ్రహం వెనుక భాగం లో పైన చూపించిన ఇత్తడి కమాన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాదాపూగా 46000/- రూపాయలతో తయారు చేయించడం జరిగింది. దీనికి సంబంధించిన దాతలుమాజీ ఎంపీటీసీ సపారి సంగమ్మ కుమారుడు సపారి రాజు కి. శే. దేవరదేశి యాదగిరి కుమారులు దేవర దేశి చంద్రశేఖర్ మరియు దేవర దేశి సూర్య ప్రకాష్ ఆర్థిక సహకారం అందించారు. బుధవారం ఉదయం శ్రీ నరహరి పంతులచే అభిషేకం, పూజ కార్యక్రమం అమ్మ వారికీ అలంకరణ కార్యక్రమం కలదు. కావున గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు అందరు సకాలంలో హాజరై పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ దుర్గా దేవి అమ్మ వారి కృపకు ప్రాప్తులు కావలసినదిగా నిర్వాణ కమిటీ తరుపన విజ్ఞప్తి. ఓం శ్రీ మాత్రేనమః చిన్నలు పెద్దలు యువనస్తులు నాయకులు భజన మండలి భక్తులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మందిర నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా సమాచారశాఖ ( ఐ ఎండ్ పి ఆర్ ) తెలంగాణ సాంస్కృతిక సారథి గడ్డం శ్రీనివాస్ కు విధులు నిర్వహణకు గాను 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ మహేష. బి.గితే చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకోవడం జరిగింది.

# బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

## ఆహార నాణ్యతను పరిశీలించిన రాధిక గుప్తా




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 19:** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం కీసర మండలం అంకిరెడ్డి పల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ లకు నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. వంట గది, స్టోర్ ను పరిశీలించి, వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.




పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. స్కూల్, కాలేజీ స్ట్రేంత్ ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులలో తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న%శీ%, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిలో భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 :** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2వ బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి భూ కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన జరిగిందని,ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని,ఈ ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు.1971లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో భూ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇనాం,సీలింగ్ చట్టం ప్రవేశపెట్టి ఒకే సర్వే నెంబర్ లో పెద్ద మొత్తంలో భూ విస్తీర్ణం కలిగిన భూస్వాముల నుండి 10 ఎకరాలు సీలింగ్ చట్టం క్రింద తీసుకోవడం జరిగిందని తెలిపారు. టేనేంట్ యాక్ట్ క్రింద భూస్వాముల నుండి లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలుదారుకు హక్కు కల్పించి సీలింగ్ నుండి పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకే సర్వే నెంబర్లు పట్టా, సీలింగ్, కాంప్లికేషన్ రకాల భూములను గుర్తించి రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేవారని,1973 -74 నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత 100 ఎకరాలలో 10 ఎకరాలు సీలింగ్ పట్టా చేయడం జరిగిందని తెలిపారు.సర్వేయర్లు దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని,సీలింగ్ భూమిని గుర్తించాలని,ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ప్రస్తుతం వచ్చే దరఖాస్తులను రిజిస్ట్రేషన్, మార్పులు,భూధార్ గుర్తింపు, ఇతర ఆధారాలను పరిశీలించి సీలింగ్,పట్టా,38-ఈ,ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు.పట్టాదారులు తమ భూమి అభివృద్ధి సమయంలో రోడ్లకు కొంత భూమిని కేటాయించాలని,ఈ విషయంపై పట్టాదారులకు వివరించాలని, దరఖాస్తు సమయంలో వివరాలను పూర్తిగా పరిశీలించాలని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన 162 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ అందించి,2వ విడతలో 169 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, సర్వేయర్లు శిక్షణలో చట్టంలోని పూర్తి వివరాలు తెలుసుకోవాలని, తమ విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, అసలైన పట్టాదారులు,ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కంటికి కునుకు లేకుండా చేస్తున్న సింగూరు ప్రాజెక్టు

## సింగూరు ప్రాజెక్టు పగులుతుందని వస్తున్న వార్తలతో భయం

## పోచారం గ్రామం నుంచి కొన్ని కుటుంబాలు పూర్తిగా కాలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టుకు ప్రమాదం అన్న వార్తలు, మండల పరిధిలోని పోచారం, గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది,గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు, వరద నీరు ప్రాజెక్టులోకి అధికంగా వచ్చి చేరుతుండడంతో, ప్రాజెక్టుకు ప్రమాదం అన్న వార్తలు, గ్రామస్తులను బెంబేలెత్తిస్తున్నాయి, ప్రాజెక్టు 1987, లో ప్రారంభించి సుమారు 40, సంవత్సరాలు కావస్తుంది, తక్కువ కాలంలో ప్రాజెక్టు పగిలిపోవడం ఏమిటని, అలా జరిగితే మా గ్రామం నిండా మునిగిపోతుందని, గ్రామస్తులు భయపడుతున్నారు, సింగూరు ప్రాజెక్టుకు గనుక ప్రమాదం జరిగితే పోచారం గ్రామాన్ని మొత్తం సింగూరు నీరు ముంచేస్తుందని, అలా జరిగితే ప్రజల ప్రాణాలకే ముప్పని అంటున్నారు, నిజమేదో అబద్ధం ఏదో కానీ, గ్రామాన్ని భయం పట్టిపీడిస్తుందని, ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికే విషపురుగులతో గ్రామస్తులు భయపడుతుంటే, ప్రాజెక్టు వదంతాలు మరో భయంకరమైన భయాన్ని కలిగిస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గతంలో ఇదే భయం1995,లో 35, సంవత్సరాల క్రితం సింగూరు ప్రాజెక్టు 6,వ నెంబర్ గేటు కొట్టుకొని పోయినప్పుడు, నెల రోజులపాటు కంటికి కునుకు లేకుండా, పోచారం గ్రామ ప్రజలు గడిపిన రోజులు ఉన్నాయి, అప్పుడప్పుడు గ్రామాన్ని వణికిస్తున్న సింగూర్ ప్రాజెక్టు, గతంలో రెండు మార్లు గ్రామ సమీపానికి ప్రాజెక్టు నీరు వచ్చిందని, గ్రామంలోని కొన్ని కుటుంబాలు పూర్తిగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని, మాకు ప్రత్యామ్నయ మార్గాలు చూపాలని, పోచారం గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు....



# ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 :** వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాగు,కల్వర్టు ప్రాంతాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,వాగులలో వరద ఉధృతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగునీటి కారణంగా దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని,బ్లీచింగ్,ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వృద్దిని నిరోధించాలని,సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని,కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు,నది, చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని,వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు.మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళన తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు.జిల్లాలో మరో 24 గంటలు వర్ష సూచన ఉందని, జిల్లాలో దెబ్బతిన్న నివాస గృహాల వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించడం జరిగిందని,పొలాలలో ఉన్న వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాగులు,నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని,లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్.బృందాలు,రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భయాందోళనలో దన్నూర గ్రామ ప్రజలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 19 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం లోని, టేక్మాల్ మండల పరిధిలో గల దన్నారం, బసవన్న చెరువు కురుస్తున్న వర్షానికి నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి, ఆ గ్రామ చెరువులోనికి, వర్షపు నీరు వరద నీరు కలిపి, చెరువు మొత్తం నిండుకుండలా మారి ఆగ్రామ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తుంది, రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తుంది, ఎప్పుడు ఏ క్షణం అన్నట్లు గ్రామ ప్రజలు, దిక్కుతోచని స్థితిలో ఉన్నారు, ఈ గ్రామం మీదుగానే జోగిపేట్, సంగారెడ్డి, పటాన్ చెరువు, లింగంపల్లి, హైదరాబాద్ వరకు దన్నారం మీదుగా బస్సు సౌకర్యం ఉంటుంది, ఇప్పుడున్న పరిస్థితులలో ఆ గ్రామమే జలదిగ్బంధమై ఉంది, ఓవైపు మంజీరా నది, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్ళలేని పరిస్థితి, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, బసవన్న చెరువు పరిస్థితిని పట్టించుకోగలరని, దన్నారం గ్రామ ప్రజలు కోరుతున్నారు...

# దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వాణాధికారి రాధాబాయి సమీక్షించి, స్వయంగా పర్యవేక్షించారు.

వేద పండితులు ఆలయ అర్చకులు ఆశీర్వచనాన్ని అందజేశారు.

మంత్రి ఆరోగ్య మరియు ఆయురారోగ్య సంపత్తుల కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 :** జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని,యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం పార్ పల్లి గ్రామ వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా, జైపూర్ ఏ.సి.పి.వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ,పోలీస్,వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 2 వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం ఆగస్టు 19 నాటితో పోలిస్తే 500 మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించడం జరిగిందని తెలిపారు.యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మకూడదని,సాగుకు అవసరమైన 3 బస్తాలలో 2 బస్తాలను ఇప్పటికే రైతులకు అందించడం జరిగిందని, మిగిలిన 1 వస్తా యూరియాను సకాలంలో అందిస్తామని తెలిపారు.రైతులకు రాయితీతో 265 రూపాయలకు ఒక బస్తా చొప్పున యూరియా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 14వ తేదీన సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సంబంధిత వ్యక్తులపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు.డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని,అవసరం కలిగిన రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేనలో విత్తన గణపతిని పూజిద్దాం.

## పర్యావరణాన్ని కాపాడుదాం.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేములవాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు విత్తన గణపతి అందజేశారు. వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా విత్తన గణపతిని వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్, నాయకులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు నిన్న శెట్టి విజయ్, నరాల శేఖర్, జోగిని శంకర్, హరితసేన వేములవాడ సభ్యులు కమల్ గౌడ్, కిరణ్, సందీప్, కరుణాకర్, గుడిసె సదానందం, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## భారీ విగ్రహాలకు బ్రేక్,

## ధర్మారం యువత వినూత్న నిర్ణయం.

### యువత ప్రాణ నష్టం దృష్ట్యా, ధర్మారం ముదిరాజ్ యువసేన 5 ఫీట్ల లోపు వినాయక విగ్రహాలు ప్రతిష్టించనున్నట్లు తీర్మానం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వినాయక మంటపనిర్వాకులు, ముఖ్యంగా యువతకు ఒక విజ్ఞప్తి చేస్తూ, పెద్ద విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల రవాణా సమయంలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా రోడ్లపై ట్రాఫిక్ కు అంతరాయం కలగడం, ప్రమాదాల కారణంగా అమూల్యమైన ప్రాణా నష్టం జరగడం వంటి సంఘటనలు ఇటీవల హైదరాబాద్, కామారెడ్డి, మంగళవారం రోజున సిరిసిల్ల ప్రాంతాలలో చోటు చేసుకున్న ప్రమాదాలలో అనేక మంది యువత చనిపోవడం ఆ కుటుంబాలకు తీరని లోటు ఏర్పడిన ఘటనలు పునరావృత్తం కాకుండా వినాయక మంటప నిర్వాహకులు సాధ్యమైనంత మేరకు ఐదు ఫీట్ల లోపు ఉన్న చిన్న విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని ధర్మారం యువత విజ్ఞప్తి చేశారు.

పెద్ద విగ్రహాల కంటే చిన్న విగ్రహాలతో సాంప్రదాయ పూజా విధానాలు మరింత సాఫీగా, సురక్షితంగా సాగుతాయని యువత భావిస్తుంది కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ముదిరాజ్ యువసేన వినాయక మంటపనిర్వాకులు ఈసారి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్నప్పటికీ, ప్రస్తుతం జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు.



ప్రజా భద్రత కోసం ఐదు ఫీట్లు లేదా అంతకంటే తక్కువ సైజు గల వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించేందుకు తీర్మాన్నించుకున్నట్లు తెలిపారు.

ధర్మారం ముదిరాజ్ యువత చేసిన తీర్మానాన్ని పలు గ్రామాలలో యువకులు ఆచరించాలని ధర్మారం గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## తంగళ్ళపల్లి లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం),** మంగళవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ, మరియు కెసిఆర్ నగర్ లోను డెంగ్యూ నివారణ కార్యక్రమంలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లాలో అధిక వర్షపాతం కురుస్తున్నందున నీటి నిల్వలు ఉండే అవకాశం ఉన్నందున గ్రామ పరిసరాల్లో మరియు ఇంటి పరిసరాలలో నీరు నిలిచే అవకాశం ఉన్నందున ప్రతిరోజు డ్రై డే కార్యక్రమం మరియు డెంగ్యూ నివారణలో సంబంధిత శాఖల సమన్వయంతో నిర్వహించవలసిందిగా సూచిస్తూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా జ్వరం వచ్చిన వెంటనే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి చికిత్స అందించవలసిందిగా సూచిస్తూ, వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్ర పరిధిలోనే అందుబాటులో ఉండవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, రాపిడ్ రెస్పాన్స్ టీమ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి క్షణాన్ని మధుర జ్ఞాపకంగా, సజీవంగా నిలిపేది, చూపించగలిగేది ఒక్క ఫోటో మాత్రమే.

### ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని, ఓ చిత్రంలో చూపేదే ఫోటో అన్నారు. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అన్నారు. అందమైన ఫోటోలు దిగి మన గతాన్ని భద్రపరిచేది ఫోటో అన్నారు. రెప్పపాటు కాలంలో మాయమయ్యే దృశ్యాలను పదిలంగా ఉంచేదే ఫోటో అన్నారు అనేక అనుభూతులను, అద్భుతాలను, కెమెరాల్లో బంధించి, ఎన్నో తీపి జ్ఞాపకాలను పంచుతూ, మన మొహాలపై చిరునవ్వు పూజించే ఫోటోగ్రాఫర్లకు మరో మరో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజన్న సేవలో కేసీఆర్ సతీమణి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజు రాజేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు సతీమణి శోభమ్మ మరియు కేటీఆర్ కుమారుడు హిమాన్షు తో కలిసి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. ముందుగా ప్రధాన ద్వారం నుండి ఆలయంలోనికి ప్రవేశించగానే అర్చకులు వేదమంత్రోచ్చారణాల మధ్య ఆహ్వానం పలికినారు. అర్చకులు వారికి పూలమాలలను అందజేసినారు. మొదట శివునికి ప్రీతికరమైన కోడె మొక్కులను చెల్లించుకున్నారు. తదనంతరం ప్రధాన ఆలయంలోని విగ్నేశ్వరుని దర్శించుకొని, పూజలు చేసిన తర్వాత ఆలయంలోని గర్భగుడిలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. తదనంతరం అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. కెసిఆర్ సతీమణి స్వామివారిని దర్శనం చేసుకుని బయటకు వచ్చిన తర్వాత సుదూర ప్రాంతాల నుండి రాజన్న దర్శనానికి వచ్చిన మహిళా భక్తులు శోభమ్మ వద్దకు వెళ్లి కరచాలనం చేసి మళ్లీ ఎన్నికలలో కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి కావాలని, సారే రావాలని భక్తులు శోభమ్మతో చెప్పడం ఆలయంలో ఉన్న భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, నరాల శేఖర్, జోగిని శంకర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సతీష్, డాక్టర్ శ్రీనివాస్, మల్లేశం, కొండ కనకయ్య, అంజద్ పాషా, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో నెత్తిన బోనాలతో బారులు తీరిన మహిళ భక్తులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో శ్రావణమాసం ముగుస్తుండడంతో మంగళవారం రోజున మహిళలు నెత్తిన బోనాలతో, సంకల పిల్లలతో, మొక్కులు చెల్లించుకోవడానికి బారులు తీరినారు. ఆనవాయితీ ప్రకారం సోమవారం రోజున తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు మంగళవారం రోజున బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు చెల్లించడం, కోళ్లు, గొర్రెలను, మేకలను అమ్మవారికి బలివ్వడం ఆనవాయితీగా వస్తున్నది. మంగళవారం వేకువజాము నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి డప్పు చప్పుల మధ్య పోతురాజుల నృత్యాలతో, శివసత్తుల ఆటలతో, భారీ ఊరేగింపుగా ఆలయ వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో బద్దిపోచమ్మ ఆలయానికి భక్తులు తరలి రావడంతో బద్ది పోచమ్మ ఆలయంలోని క్యూ లైన్లు మొత్తం నుండి ప్రధాన రహదారి పై భక్తులు క్యూ కట్టినారు. బద్ది పోచమ్మ అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పైగా పట్టింది. భారీ సంఖ్యలో వచ్చిన భక్తులతో బద్దిపోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాలు సందడిగా మారినాయి.

# సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), ఆగస్టు 19** తేదీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపి గుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయ ప్రయాసలు ఓర్చుకొని చిత్రాలుగా అందించి మా చిన్నతనం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న వీరు ఎన్నో మధురమైన అనుభూతులను ప్రజలకు అందించే విధంగా ఫోటోలు తీసి అందించారని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేములవాడ పట్టణ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబు జానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మరియు మ్యాన భూమయ్యలను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని ఫోటోగ్రాఫర్లను గుర్తించి ట్రస్టు ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని, నాటి ఫోటోగ్రఫీ విలువలు నేడు లేవని ఆ రోజుల్లో ఫోటోగ్రాఫర్ ను ఒక కుటుంబ సభ్యునిగా గుర్తించేవారని, ఇప్పుడున్న టెక్నాలజీ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక మొబైల్ ఫోన్లతో ఫోటోలు దిగుతూ ఉన్నారని, దాంతో ఫోటోగ్రాఫర్ల జీవన విధానం కష్టతరంగా మారిందన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోటరాజు, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, సగ్గు రాహుల్ మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# అమ్మవారికి అగ్గిపెట్టలో ఇమిడే చీర సమర్పణ. సిరిసిల్ల చేనేత కళాకారుడి ప్రత్యేక చీర తయారీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి సిరిసిల్ల సాయి నగర్ కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ ఒక అపూర్వమైన అగ్గి పెట్టెలో ఇమిడే పరిమళించే పట్టుచీరను సమర్పించాడు. ఈ ప్రత్యేక చీరను ఆయన రాజన్న ఆలయ కార్యనిర్వానాధికారి రాధాబాయికి అందజేశారు. ఈ సందర్భంగా నల్ల విజయకుమార్ మాట్లాడుతూ ఈ చీర యొక్క ప్రత్యేకతలను తెలిపాడు. ఈ చీర పొడవు 5.5 మీటర్లు ఉంటుందని, వెడల్పు 48 ఇంచులు ఉంటుందని, బరువు కేవలం 250 గ్రాములు మాత్రమే ఉంటుందని, పూర్తిగా పట్టు దారాలతో, బంగారు జరి సహా 21 రకాల సుగంధ ద్రవ్యాలతో తయారు చేయబడింది అని తెలిపారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు పలకగా, ఈవో రాధాబాయి నల్ల విజయ్ కుమార్ కు శేష వస్త్రం కప్పి స్వామి వారి ప్రసాదం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ పర్యవేక్షకులు జీ.శ్రీనివాస్ శర్మ హాజరయ్యారు.

# జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనల తో వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాబడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 19** : ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం కాలువపల్లి గ్రామంలో తేది.18/08/2025 సోమవారం పశువులను మేపుటకు వెళ్ళినటువంటి దుబారి రామయ్య, అలానే చేపలు పట్టుటకు వెళ్ళినటువంటి పి. సాయికిరణ్, రాజబాబు, పి. రాములు సాయంత్రం అయినా ఇంటికి రాకాపోవడం తో వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండగా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన
చెంది ఈక్రమంలో రామయ్య సోదరుడు స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు కు చరవాణి ద్వారా సమాచారం అందించగా, సదరు తహసిల్దార్ కలెక్టర్ కు వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రాత్రి 11 గంటలకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం అందించి తగు సూచనలు చేశారు. ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్డీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకొని, వాగు ప్రవాహం ఎక్కువ ఉండటం వల్ల తాడు సాహాయంతో వాగు దాటి మొదట పశువుల కాపరైనటువంటి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం జరిగింది. అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి వెతుకుతూ ఉండగా చాపలు పట్టుటకు వెళ్లినటువంటి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఏఎస్ఐ సుధీర్, సురేందర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, చంద్ర, రమేష్, కానిస్టేబుల్ ఆనంద్, రమణమూర్తి, విశాల్ మరియు వారి బృందం తో పాటు తహసిల్దార్ సురేష్ బాబు, ఎం పి ఓ శ్రీధర్, డి ఈ ఈ సదయ్య, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఈ రాజ పాల్గొన్నారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 19 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: వికారాబాద్ లో శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని మల్లికార్జున స్వామి ఆలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మరియు నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు

# లోక కళ్యాణం, దేశ రక్షణ, హిందూ సంఘటన కోసం కుంకుమార్చన. గుమ్మల సత్యం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో లోక కళ్యాణం, దేశ రక్షణ, హిందూ సంఘటన కోసం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో సామూహిక సింధూర కుంకుమార్చన నిర్వహించడం జరిగిందని గుమ్మల సత్యం పేర్కొన్నారు. అనంతరం ముఖ్య వక్తగా శోభ రాణి తెలంగాణ సామాజిక సమత మాట్లాడుతూ మహిళలు సామూహికంగా పూజలు చేయడం వల్ల హిందూ ఐక్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 750 మంది మహిళలు భక్తి చేతులతో లలిత సహస్రనామాల పారాయణం చేసుకుంటూ కుంకుమార్చన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేపూరు అశోక్, కార్యదర్శి



ఆదిమూలం విద్యాసాగర్, తెలంగాణ గోరక్ష సభ్యులు ఉట్నూరి రాధాకృష్ణన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప రాణి, కర సేవకులు ఘర్షకుర్తి వెంకన్న, గడప కిషోర్ రావు, నాగుల రాములు, గౌరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చీకోటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 25-26 సీజన్ ప్యాడి కొనుగోలు కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 19:** రాబోయే ఖరీఫ్ సీజన్ 25-26 సందర్భంగా రైతుల నుండి ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో ప్యాడి యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ 25-26 సందర్భంగా రైతుల నుండి ప్యాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ముఖ్యంగా, జిల్లాలో 14 ప్యాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వాటికి అవసరమైన ఖాళీ సంచుల సమీకరణ, %ప్రాజ% ల వద్ద తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్ల ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం, మిల్లుల వద్ద గన్నీలు, రవాణా వాహనాలు సిద్ధంగా ఉంచడం, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్యాడి ని విక్రయించే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మార్కెటింగ్ శాఖ అధికారులు ప్యాడి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరైన అవగాహన కల్పించి, క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేయాలని, సివిల్ సప్లైస్ శాఖ అధికారులు మిల్లర్లతో సమన్వయం చేస్తూ ప్యాడి రవాణా మరియు నిల్వలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు ఇస్తూ తేమ శాతం 17% లోపే ప్యాడి ని తీసుకురావాలని, అధిక తేమ ఉన్న పంటను తీసుకురావడం వలన రైతులకు నష్టాలు కలగవచ్చని అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసఫరాల సంస్థ జిల్లా మేనేజర్ %వా%.సుగుణ బాయి, సివిల్ సప్లైస్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో రేజాంగుల రజ్ కళశయాత్ర



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 19:** మంచిర్యాల జిల్లా మందమర్రి లో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ సారధ్యంలో మంగళవారం మందమర్రి పట్టణానికి రేజంగుల రజ్ కలశ యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ 1962 భారత్ చైనా యుద్ధంలో 3,000 మంది చైనా సైనికులను ఎదుర్కొని 1400 మందిని మట్టుపెట్టి దేశం కోసం త్యాగం చేసిన 114 మంది యాదవ వీర యోధుల సంస్మరణర్థం యాదవ్ రెజిమెంట్ స్థాపన కోసం బీహార్ నుండి ప్రారంభమై 122 రోజుల కలశయాత్ర ఇప్పటికే 28 రాష్ట్రాలు దాటి నేడు మంచిర్యాల జిల్లా మందమర్రి కి చేరుకొని మహారాష్ట్రకు అందిస్తామని తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఇందు గార్డెన్ నుండి సోమ గూడెం టోల్గేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యాదవుల శౌర్యానికి నివాళులర్పిస్తూ దేశభక్తికి నిదర్శనంగా నవంబర్ 19 న ఢిల్లీలో కలశయాత్ర చేరుకొని భారీ ఎత్తున యాదవ సంఘం మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెత్తుల నరేష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ జనరల్ సెక్రటరీ, అఖిల భారత యాదవ మహాసభ యశ్వంత్ రాజ్ యాదవ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాజీ ఆర్మీ సైనిక్ అధికారి కిరణ్ కుమార్ యాదవ్ జాతీయ కోకన్వీనర్ సంతపుష్యాదవ్ స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ బండి సదానంద యాదవ్ అఖిలభారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449